
www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
SCAN ME
యాదాద్రి భువనగిరి | గురువారం 31, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 288 | పేజీలు: 08 | వెల: 5/

## జీఎస్ఎల్వీ - ఎఫ్16 రాకెట్ ప్రయోగం విజయవంతం



- నిసార్ ఉప గ్రహాన్ని నిర్ణీత కక్షలోకి ప్రవేశపెట్టిన షార్
- ప్రయోగాన్ని కుటుంబ సభ్యులతో వీక్షించిన కలెక్టర్

శ్రీహరికోట, జులై 30 (వార్త వేదిక సూర్య): ఇస్రో భారత అంతరిక్షంలో మరో మైలురాయిని చేరుకుంది. శ్రీహరికోటలోని షార్ నుంచి చేసిన 102 వ ప్రయోగం విజయవంతమైంది. బుధవారం సాయంత్రం 5.40 నిమిషాలకు జీఎస్ఎల్వీ - ఎఫ్16 రాకెట్ నిసార్ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ అభినందించారు. ఈ ఉపగ్రహం వాతావరణ పరిస్థితులతో పాటు, సముద్రాల లోతు, మార్పులతో పాటు రక్షణ రంగాలకు కీలకంగా మారనుంది. ఈ రాకెట్ ప్రయోగాన్ని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు. ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో కలెక్టర్ శాస్త్రవేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భారత కీర్తిని ప్రపంచపటంలో ఉన్నత స్థానంలో నిలిపిన శాస్త్రవేత్తల సేవలను కలెక్టర్ కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జేసీ శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్ షి, ఆర్ డి ఓ కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

## ముసుగు బీసీ.. మేలు ముస్లింలకు!

- ఇదే కాంగ్రెస్ బీసీ బిల్లు అసలు లక్ష్యం
- బీసీ రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు లబ్ది
- కాంగ్రెస్ రిజర్వేషన్ వెనక కుట్ర ఇదే
- మజ్లిస్‌కు మరిన్ని సీట్లు కేటాయించే ఎత్తుగడ
- దానితో బీసీల నోట్లో మన్నుపోసే కుట్ర
- ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ విమర్శలు దారుణం
- కాంగ్రెస్‌ది పాకిస్తాన్ భాష.. దానికి టీఆర్ఎస్ వత్తాసు
- కాంగ్రెస్-టీఆర్ఎస్‌కు ఏదీ దేశభక్తి?
- కాంగ్రెస్ రిజర్వేషన్ వెనక కుట్ర ఇదే
- ఖమ్మం గడ్డను బిజెపి అడ్డాగా మార్చుతాం.
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు



ఇల్లందు,జులై 30 (వార్త వేదిక సూర్య): 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తర్జనభర్జన చేస్తూ, రాజకీయ లబ్ధి పొందాలనే కుట్రలో భాగంగా ఆ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు కేటాయించేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రకు బీసీ సంఘాలు అన్నీ వ్యతిరేకిస్తున్నాయి. అదే విధంగా కాంగ్రెస్ పార్టీలోని బీసీ నాయకులు కూడా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. GHMC పరిధిలో 50 డివిజన్లు బీసీ రిజర్వేషన్ కింద ఉన్నాయి. అయితే గతంలో బీసీలకు రిజర్వు చేసిన డివిజన్లలో 35 సీట్లను మజ్లిస్ అభ్యర్థులకు కేటాయించడం వల్ల బీసీల ప్రాతినిధ్యం తగ్గిపోయింది. మండల్ కమిషన్ రిపోర్టు వచ్చినప్పుడు వీపీ సింగ్ ప్రభుత్వానికి బిజెపి మద్దతు ఇచ్చింది.

గత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో 4 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు రిజర్వేషన్లు 10 శాతానికి పెంచి, ఎంఐఎం కు ఇంకొన్ని సీట్లు దారాదత్తం చేయాలని చూస్తోంది. ప్రతిసారీ ఓబీసీలకు ఈ విధంగా అన్యాయం జరుగుతోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీఆర్ఎస్ పార్టీకి నైతికంగా విమర్శించే హక్కే లేదు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే అనంతరం సుప్రీంకోర్టులో కేసు ఉంది అనే నెపంతో దానిని 28 శాతానికి పరిమితం చేశారు.

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీ రిజర్వేషన్లను అమలు చేయలేక బిజెపిపై బురద జల్లే ప్రయత్నం చేస్తోంది. 42 శాతం బీసీ రిజర్వేషన్లలో మతపరమైన రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వడానికి అధికారం లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు బిజెపి మద్దతు ఇస్తోంది. దానికి కావాల్సిన చట్ట సవరణ చేయాలి. ఆర్డినెన్స్‌ను బహిర్గతం చేయాలి.

బిజెపి ఓబీసీల పక్షాన ఉంటుంది. మిగతా 2లో..

## పాక్‌కు సింధూ జలాలు ఇచ్చేది లేదు

- నీరు,రక్తం కలసి ప్రవహించవు
- నెహ్రూ తప్పిదాలను సరిచేస్తున్నాం
- కాల్పుల విరమణలో మూడో పార్టీ జోక్యం లేదు
- కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్

ఢిల్లీ,జులై 30 (వార్త వేదిక సూర్య): పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని కేంద్ర



విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారం నాడు స్పష్టత ఇచ్చారు. ప్రధానమంత్రి మోదీ చెప్పినట్టుగా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన చెప్పారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందని, నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం' అని జైశంకర్ అన్నారు. మిగతా 2లో..

## ఆగస్టు 4న నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ

- అదే రోజు మినిస్టర్ క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవం
- రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది
- నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయండి
- నల్గొండకు YIIRS మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్,జులై 30 (వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని రాష్ట్ర రోడ్లు భవ నాలు, సినిమాటోగ్రఫీ



శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

బుధవారం నాడు సంబంధిత అధికారులు,కన్సల్టెన్సీ తో మంత్రుల నివాస సముదాయంలోని తన క్యాంపు కార్యాలయంలో నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమిపూజ, మినిస్టర్ మిగతా 2లో..



## తెలంగాణలో విద్యుత్ సంస్కరణలు

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్,జులై 30 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రం లో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ తో పాటు కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్ కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు.

రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్ ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగు తుందన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణ తో పాటు విద్యుత్ సంస్థల పై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని అదేశించారు. 10 శాతం వరకు వడ్డీపై తీసుకున్న రుణాల తో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవాలని అదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటు లోకి తీసుకురావాలని అధికారులకు సీఎం సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. యుద్ధప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, టీజీ జెన్‌కో సీఎండీ హరీష్, టీజీ ఎస్పీడీఎస్ఎల్ సీఎండీ ముషారఫ్, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, టీజీ రెడ్‌కో వీసీ అండ్ ఎం.డి అనిల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

- మహిళల పేరిట సంక్షేమ పథకాలు అమలు
- నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలోలబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి,జులై 30 (వార్త వేదిక సూర్య): కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, మహిళల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తు న్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలిసి బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్ర మంలో పాల్గొన్ని మొక్కలు నాటారు. అనంతరం నేల కొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను




జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల కష్టాలు చూసిన ప్రభుత్వం వారికి భరోసా కల్పించే విధంగా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రతి రోజు పేదల ముఖంలో మిగతా 2లో..



## భారత్‌పై అమెరికా సుంకాల మోత

- 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు డోనాల్డ్ ట్రంప్ వెల్లడి

అమెరికా: భారత్‌కు అగ్రరాజ్యం అమెరికా మరోసారి షాకిచ్చింది. మరోసారి భారత్‌పై అమెరికా అధిక సుంకాలను విధించింది. దాదాపు 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఈ పెంచిన సుంకాలు ఆగస్టు 1 నుంచి అమలు కానున్నట్లు ప్రకటించారు. రష్యా నుంచి భారత్ భారీగా ఆయుధాలు కొనుగోలు చేసిందని, ఉక్రెయిన్‌పై దాడులు ఆపాలని అన్ని దేశాలు చెప్పాయని ట్రంప్ తెలిపారు. కానీ భారత్, చైనా మాత్రం రష్యా నుంచి చమురు కొంటున్నాయంటూ ఆరోపించారు.

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## జూలురి సుశీలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

**దేవరకొండ, జూలై 30(వార్త వేదిక సూర్య):** చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన జూలురి శ్రీధర్ మాతృమూర్తి జూలురి సుశీలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.ఆయన వెంట తీదేడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,మర్రు శ్రీనివాసరావు,జెల్లా వెంకటేశ్వర్లు,వీరమల్ల జగదీష్,ఉడుత శంకరయ్య,వలమోని వెంకటయ్య,సందె దేవయ్య,గ్రామ పెద్దలు మోర కిరణ్,దాసరి మల్లయ్య,నేలపట్ల అంజయ్య, తదితరులున్నారు.

## శ్రీలత మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- పాలడుగు నాగార్జున డిమాండ్**

**నల్లగొండ,జూలై 30 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా కేంద్రంలో దళిత యువతి శ్రీలత అనుమానాస్పద మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని కుల వివేక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ ప్రభుత్వ దవాఖానాలో జరిగిన పోస్ట్‌మార్టం సందర్భంగా శ్రీలత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ, "శ్రీలత మృతి హత్యా? ఆత్మహత్యా? అన్న విషయాన్ని పోలీసు యంత్రాంగం నిగ్గు తేల్చాలి. ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి, కులం అడ్డుగా వచ్చిందని దళిత యువతిని హత్య చేశారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు," అని పేర్కొన్నారు. "శ్రీలతను బంగ్లాలోకి



తీసుకెళ్లి మత్తుమందు ఇచ్చి చంపి ఉరివేశారని కొందరు చెబుతున్నారు. ఇది పరువు హత్యగా భావించాలి. ఈ ఘటనకు బాధ్యులైనవారిపై ఖచ్చితంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి హత్య నేరంగా విచారించి శిక్షించాలి," అని కోరారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో దళితులపై జరిగే పరువు హత్యలు, కులహత్యలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా దళిత మహిళలపై అత్యంత క్రూరంగా హింస కొనసాగుతోందని తీవ్రంగా ఖండించారు.శ్రీలత కుటుంబానికి ప్రభుత్వ సహాయం కల్పించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారక చర్యలు తీసుకోవాలని పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.

## ఎమ్మార్పీఎస్ వీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో పడమటిపల్లి గ్రామ సమావేశం

**ఆగస్టు 13న ఛలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయండి**

**దేవరకొండ, జూలై 30 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం పడమట పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఆగస్టు 1 మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో వికలాంగుల చేయుత పెన్షన్దారుల పెన్షన్ పెంపు కోసం నిర్వహించబోయే సన్నాహక సభను విజయవంతం చేద్దాం. సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక



అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది అని ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంబో తెలిపారు వికలాంగులకు నెలకు 6వేలు.. వృద్ధులకు వితంతువులకు 4వేల రూపాయలు పెన్షన్ పెంపుదలకై. మీటింగ్ ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో, నల్ల చెన్నయ్య మాదిగ, పల్లె సాయిబాబు మాదిగ, పల్లె కిరణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 4న నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ

(మొదటి పేజీ తరువాయి)

క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం పై మంత్రి సమీక్ష నిర్వహించారు.

ఆగస్టు 4న ఉదయం నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ ఉంటుందని,అదే రోజు ఇటీవల నూతనంగా నిర్మించిన మినిస్టర్ క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవం కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నమూనాలను మంత్రి పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. 22 ఎకరాల్లో 5,36,194 స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంలో సుమారు 200 కోట్ల అంచనాతో అధునాతన హంగులతో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేయనున్నామని మంత్రి వెల్లడించారు. అకాడమీ బిల్డింగ్స్,స్టాఫ్ బిల్డింగ్స్, ప్లే గ్రౌండ్, థియేటర్,విద్యార్థులకు స్కిల్ డెవల్మపెంట్ లాంటి బ్లాకులు ప్రత్యేకంగా ఉండనున్నాయన్నారు.

భూమి పూజ అయిన తర్వాత ఎక్కడ రాజీ పడకుండా..నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ 18నెలల నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ పేద విద్యార్థులకు కార్పోరేట్ కు దీటుగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను,వరల్డ్ క్లాస్ స్కిల్స్ ను అందించే రెడెన్షియల్ స్కూల్ అందుబాటులోకి వస్తే వారి జీవన శైలిలో గణనీయమైన మార్పు వస్తుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఈ (YIIRS) రెసిడెన్షియల్ స్కూల్ వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రత్యేక చొరవతో మనసు పెట్టి పనిచేయాలని చెప్పారు.

నల్గొండకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించే బాధ్యత నాది

**కాంగ్రెస్ హయంలోనే రైతాంగానికి సమృద్ధిగా సాగు జలాలు.**

**చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తా.**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, జూలై 30(వార్త వేదిక సూర్య):** డిండి మండల కేంద్రంలోని విఆర్‌ఏ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులను అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు సాగునీరు రైతులతో కలిసి విడుదల చేయడం జరిగింది. డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్ మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు పంపిణీ చేసి, కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలోనే ఒక రికార్డు.

ఒక దేవరకొండ నియోజకవర్గంలోనే కొత్తగా 11736 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం. ప్రతి సెంటు గుంటకు సాగునీరు అందిస్తామని అన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గారు అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు సకాలంలో సాగు నీటిని అందిస్తున్నామన్నారు. రైతులు సమన్వయంతో వ్యవహరిస్తూ సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, వ్యవసాయానికి అన్ని విధాలుగా అండగా ఉంటోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థి అంతర్జాతీయ ప్రమాణాలతో ఉత్తమ విద్య పొందాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కొనసాగుతుంది. విద్యార్థుల ఆశయాలు, యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర మీడియం విద్యా అవకాశాలను విస్తరిస్తున్నాం. యూనివర్సిటీలలో అవసరమైన సదుపాయాల కోసం, ఓపెన్ ఆడిటోరియంలాంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తోంది. విద్యా రంగంలో సమూల మార్పు కోసం మా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది. యువత భవిష్యత్తు వెలుగులు నింపే దిశగా ప్రతి అడుగూ ప్రగతికి చిహ్నంగా మారుతుంది. ఈ కార్యక్రమంలో




ప్రభుత్వం పలు విద్యా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది. రెసిడెన్షియల్ స్కూల్‌లలో డైట్ ఛార్జీలను 40% పెంచి ఉత్తమ పోషణ మెనూను అమలు చేస్తున్నాం.

భావ స్వేచ్ఛకు మా ప్రభుత్వం పూర్తి గౌరవం ఇస్తుంది. అభివృద్ధికి విద్యే మార్గం. అంతర్జాతీయ పోటీకి తగినట్లుగా ఇంగ్లీష్ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ,మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**-మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..**

**మోత్కూరు, జూలై 30 (వార్త వేదిక సూర్య):** రానున్న స్థానిక, మున్సిపల్ ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నాడు మండలంలో పాటిమట్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో జరిగిన బిఆర్.ఎస్ మోత్కూరు, అడ్డగూడూరు ( మండలాల ) ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాయమాటలతో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అమలు కాని హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. ప్రధానంగా ఆరు గ్యారంటీలలో ఇచ్చిన అమలు చేయలేని దుస్థితి ఏర్పడటంతో పాటు వివాహ మహిళలకు లక్ష రూపాయలు నగదు తో పాటు తులం బంగారం, మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇచ్చిన హామీలను గాలికే వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నాడు రైతంగానికి నీరు అందిస్తే...నేడు ఎండ పెడుతుండే.

బిఆర్ఎస్ గత పదేళ్ల పరిపాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యతతో నిర్మించి, తెలంగాణ రాష్ట్ర తైతంగానికి సాగునీరు అందించి ప్రజలు సుభిక్షంగా ఉండేలా అందిస్తే నేడు కాళేశ్వరం నీళ్లను ఆంధ్రకు తరలించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రలో నిర్మిస్తే తెలంగాణకు నీరు రాకుండా పోతుందని తమ పద్ధతి రాజకీయాల కోసం సీఎం రేవంత్ గురువైన




చంద్రబాబుకు ఈ ప్రాజెక్టును అప్పగించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ లు మాట్లాడుతూ ఎన్నికల ముందు 420 హామీలు రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రాన్ని ఒప్పించడంలో పూర్తి విఫలమైందని ఆరోపించారు. 42% పై కేంద్రంపై చేస్తున్నామని తేదీలు ప్రకటించి మళ్లీ తేదీలు మార్చే విధంగా వెనక్కి ఎందుకు తీసుకున్నారోసమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లుపై కాంగ్రెస్ బిజెపి పార్టీలు రాజకీయాలు చేసి స్థానిక ఎన్నికల్లో



గెలుపొందే విధంగా ప్రయత్నిస్తున్నానని ఎన్నికను బీసీలు కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. బీసీ 42 శాతం బిల్లు పెట్టుడకై త్వరలో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో బి.ఆర్.ఎస్. జిల్లా అధ్యక్షులు కంచర్ల రామ కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ్మా రెడ్డి , నెవూరి ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కొనతం యాకుబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్ నాథ్, మోత్కూరు మున్సిపల్ అధ్యక్షులు మోత్కూరు అడ్డగూడూరు పొన్నె బోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముసుగు బీసీ.. మేలు ముస్లింలకు!

(మొదటి పేజీ తరువాయి)

వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుంది. ఆపరేషన్ సిందూర్‌పై నిన్న పార్లమెంట్‌లో చర్చ జరిగింది. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం బాధాకరం. గతంలో ఉరి సర్జికల్ స్ట్రైక్స్‌లో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను భారత ఆర్మీ ధ్వంసం చేసింది. పదేపదే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు భారత సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి దేశాన్ని రక్షిస్తున్న సైనికులను తక్కువ చేస్తూ మాట్లాడుతున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ కూడా ఇదే విధంగా మాట్లాడారు. భారత ఆర్మీ నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్స్‌పై.. మసూద్ అజర్ చెబుతున్నట్టే... సర్జికల్ స్ట్రైక్స్ జరగలేదని వ్యాఖ్యానించారు. భారత ఆర్మీని కించపర్చేలా మాట్లాడారు. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్'లో భారత సైన్యం పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపింది. ఈ దాడుల్లో 9 ఉగ్రస్థావరాలు ధ్వంసమయ్యాయి. కానీ ఈ విషయంలో భారత సైనికుల త్యాగాలను కించపరిచేలా, పాక్‌కు అనుకూలంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మాట్లాడటం బాధాకరం.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత ఆర్మీ చర్యల వెనుక ఉన్న సాహసాన్ని, వ్యూహాన్ని, విజయాలను స్పష్టంగా వివరించారు. కాని, కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలు చేస్తూ పాకిస్తాన్ భాష మాట్లాడుతోంది. ఆ భాషకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తోంది. దేశ వ్యతిరేక కార్యకలాపాల విషయంలో, దేశ భద్రతకు సంబంధించిన అంశాల్లో కాంగ్రెస్–బీఆర్ఎస్ పార్టీలు కలిసి వ్యవహరిస్తున్నాయి. దీనిని బిజెపి సహించదు. దేశానికి, ఓబీసీలకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోంది. కమ్యూనిస్టు పార్టీల నుంచి అనేకమంది కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారు.

ఖమ్మం జిల్లాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బిజెపి కార్యకర్త సాయి గణేష్‌పై తప్పుడు కేసు పెట్టి ఒత్తిడి తేవడం వల్ల తీవ్ర మనోవేదనకు గురై, ఆత్మహత్య చేసుకున్నారు. ఇది బాధాకరమైన విషయం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీపీఎం క్యాడర్ మొత్తం బిజెపి వైపు చూస్తోంది. బిజెపిలో చేరాలని చూస్తున్నారు.

నేను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితుడైన తర్వాత నల్లగొండ, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాల్లో పర్యటిస్తున్నాను. దక్షిణ తెలంగాణలో బిజెపి ని బలోపేతం చేయడమే నా లక్ష్యం. కమ్యూనిస్టులు గతంలో ఖమ్మం జిల్లాను తమ అడ్డాగా చెప్పుకున్నారు. భవిష్యత్తులో ఖమ్మం గడ్డను బిజెపి అడ్డాగా మార్చుతాం.

మహబూబాబాద్‌లో కూడా కార్యకర్తలు, ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. పూర్తి కాకుండా నిలిచిపోయిన సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టులను త్వరితంగా పూర్తి చేసి బీడు భూములకు సాగునీరు అందించాలి. దీనిపై మా పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రభుత్వానికి స్పష్టత కోరతారు.

## పాక్‌కు సింధూ జలాలు ఇచ్చేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

అప్పటి నెహ్రూ ప్రపంచ శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని, మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ అన్నారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకోవడాన్ని జైశంకర్ గుర్తు చేశారు.

ఆపరేషన్ సింధూర్ జరుగుతుండగా పాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించడం వెనుక థర్డ్ పార్టీ ప్రమేయం ఏదీ లేదని జైశంకర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్‌ను నిలపేయడం వెనుక ఎలాంటి వాణిజ్య కారణాలు కూడా లేవన్నారు.

ఏప్రిల్ 22 – జూన్ 16 మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని పేర్కొన్నారు. క్రాస్–బోర్డర్ టెర్రరిజాన్ని భారత్ ఎలాంటి పరిస్థితిల్లోనూ సహించేది లేదని, పాక్‌కు గుణపాఠం చెప్పేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని, పొరుగుదేశం మళ్లీ దాడులకు దిగితే ఆపరేషన్ సిందూర్ కూడా కొనసాగుతుందని హెచ్చరించారు. పాక్ ఉగ్రవాదాన్ని ఆపనంతవరకూ, ఆ దేశంపై ఆంక్షల కత్తి వేళ్లాడుతూనే ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చిరునవ్వు ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు. ప్రతి ఇంటికి మహిళలు మహాలక్ష్మి లుగా ఎన్ని కష్టాలు వచ్చినా ఇండ్లను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో దివంగత నేత వైఎస్సార్ హయాంలో లక్ష మంది మహిళలను లక్షాధికారులు చేస్తామనీ మాట ఉండేదని, ప్రస్తుతం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోయిన ఆర్థిక సంవత్సరంలో సున్నా వడ్డీతో 25 వేల కోట్ల రూపాయలు 65 లక్షల మంది మహిళ సంఘాల మహిళలకు అందించామని అన్నారు. గడిచిన 4 నెలల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం సున్నా వడ్డీ క్రింద 855 కోట్లు మహిళా సంఘాలకు విడుదల చేశామని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో మహిళ శక్తి సంబరాలు నిర్వహిస్తూ సున్నా వడ్డీ సొమ్ము చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల్లో చేరే వయస్సును కనీస వయస్సు 15 సంవత్సరాలు గరిష్ట వయస్సు 65 సంవత్సరాలకు సవరించామని అన్నారు. గత పాలకులు పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి విమర్శించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేశామని అన్నారు.

గత పాలకులు 10 ఏళ్ళలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.

ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన పేదలందరికీ దశలవారీగా తప్పనిసరిగా అందించే బాధ్యత తనపై ఉందని అన్నారు. అనంతరం మంత్రి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెరువు మాదారం గ్రామంలో 88.5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మంగ్రాజుపల్లి గ్రామంలో మంగ్రాజుపల్లి నుండి కోరట్లగూడెం వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పరంజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హౌజింగ్ బోర్డులో భూములు బంగారమే

**ఎకరాకు రూ.65.34 కోట్లు పలికిన వేలం ధర**

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ మరోమారు వార్తల్లోకి ఎక్కింది. గతంలో ఇక్కడ ఏకంగా రెండు లక్షల వరకు గజం వేలంలో అమ్ముడయ్యింది. తాజాగా ఓపెన్ ప్లాట్ల ధర రికార్డు సృష్టించింది. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎకరా స్థలాన్ని రూ.65.34 కోట్లకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుగోలు చేశారు. హౌసింగ్ బోర్డు అధికారులు బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 11 బిడ్లు దాఖలయ్యాయి. నలుగురు బిడ్డర్లు వేలం ప్రక్రియలో పాల్గొన్నారని హౌసింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. మరోవైపు హైదరాబాద్ పరిసరాల్లోని రాజీవ్ స్వగృహ గేటెడ్ కమ్యూనిటీల్లోని ఫ్లాట్ల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.26కోట్ల ఆదాయం వచ్చిందని హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.

# టిఆర్టి క్వార్టర్‌లో పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూలై 30(వార్త వేదిక సూర్య):** టిఆర్టి క్వార్టర్ లోనీ ఒక ఇంటిలో సివరేజి లైన్ సమస్య నెలకొంది అని కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. మొత్తం పరిశీలించిన తరువాత టెక్నికల్ గా ఆ పైప్ లైన్ మార్చుట కుదరదని ఆ ఇంటి వాళ్ళకి తెలిజేశారు. నూతన లైన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు వారు సీసీ రోడ్ లైన్ మంజూరు చేయాలని కోరగా వాటర్ లైన్ వర్క్ ఉంది అని ఆ పని పూర్తి కాగానే సీసీ రోడ్ వేస్తామని స్థానికులకు ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్, నాయకులు శేఖర్, కలిమ్ తదితరులు పాల్గొన్నారు



# చైతన్య నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూలై 30(వార్త వేదిక సూర్య):** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్మించిన అదనపు అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి



సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లచ్చిరెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, నాయకులు అనిల్ చౌదరి, సుమన్ గౌడ్, సతీష్ గౌడ్, సుధాకర్ యాదవ్ కాలనీ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.250.05 లక్షల సీసీ రోడ్డు పనుల మంజూరుకు వినతి

### - మైలార్‌దేవ్‌పల్లిలో రోడ్ల నిర్మాణానికి తోకల శ్రీనివాస్ రెడ్డి కృషి

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 30(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రహదారి అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు దాదాపు రూ. 250.05 లక్షల విలువైన సీసీ రోడ్డు పనులకు సంబంధించిన వినతిని బుధవారం నాడు జి హెచ్ ఎం సి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్నకు మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రహదారులు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సర్వే చేసిన పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ ప్రొఫైల్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, వాటిని త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన జోనల్ కమిషనర్‌ను కోరారు. ఈ వినతిపై జోనల్ కమిషనర్ వెంకన్న సానుకూలంగా స్పందించి, అవసరమైన పనులు త్వరలోనే మంజూరవుతాయని, త్వరలో ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు అని అన్నారు.



# ఎంపిపిఎస్ ఆర్ కె పురం ప్రభుత్వ పాఠశాలలో బ్యాగ్స్ పంపిణీ

**సికింద్రాబాద్, జూలై 30(వార్త వేదిక సూర్య):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపిపిఎస్ ఆర్ కె పురంలోని బుధవారం ఎన్ఎఫ్సి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్





పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రైట్స్ తెలంగాణ ప్రెసిడెంట్ సుదర్శన్ బాబు మాట్లాడుతూ.. తల్లి విద్యార్థుల భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తుందని ఉపాధ్యాయులు ఇంగ్లీష్ మీడియంలో బోధించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక స్కూల్ హెడ్ మాస్టర్ బి.కల్పన, ఎస్జీటీ సయ్యద్ రూహీ, టి.వర్షా తదితరులున్నారు.

# నాగోల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్హెచ్ఓగా మక్బూల్ జాని బాధ్యతలు స్వీకరణ

**సికింద్రాబాద్, జూలై 30 (వార్త వేదిక సూర్య):** నాగోల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్హెచ్ఓగా మహమూద్ మక్బూల్ జాని బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న తన అభిమానులు ఆయను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అక్కడ ఉన్న నేతలు మాట్లాడుతూ.. మరి ఇంకా ఎన్నో ఇలాంటి ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.



# రాత్రివేళల్లో అక్రమ నిర్మాణాలు

### చెన్నూరు మున్సిపాలిటీ ఖాళీ స్థలాల కబ్జాకు యత్నం

### ఎమ్మార్పిఎస్ ముసుగులో పలువురి ఆగడాలు

**చెన్నూర్, జూలై 30(వార్త వేదిక సూర్య):** ఖాళీ స్థలాలే లక్ష్యంగా చేసుకొని పట్టణానికి చెందిన పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులు ఖబ్జాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెన్నూరు మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో గల ఓ స్థలంలో బుధవారం రోజున రాత్రివేళ పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులు అక్రమ షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లుగా ఓ వీడియో సామజిక మాద్యమంలో చక్కర్లు కొట్టగా, ఎమ్మార్పిఎస్ నాయకుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గత కొంతకాలంగా పట్టణానికి చెందిన బాసింగాల భద్రయ్య స్థలంపై కన్నేసిన ఓ అధికారపార్టీ నేత ఎమ్మార్పిఎస్ నాయకులను అడ్డం పెట్టుకొని ఖాళీ స్థలాలను కబ్జా చేసేందుకు గానూ రాత్రివేళల్లో షెడ్డు నిర్మాణం చేపడుతున్నారని, కాసులకు కక్కుర్తి పడి పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులు భూతగధాల్లో తలదూరుస్తూ అమాయక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా ఇలాంటి వారిని గుర్తించి సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# చదువు మానుకున్న వారికి రెండవ అవకాశంగా టాస్ - డీపీవో స్వాతి

### "ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ఓపెన్ విద్యకు ఊతమిచ్చిన టాస్"

### "టాస్ పోస్టర్ ఆవిష్కరణలో విద్యాభివృద్ధికి నూతన దిశ"

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 30(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ డీపీవో స్వాతి ఆధ్వర్యంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో "ఉల్లాస్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాస్ గురించి అవగాహన పెంచేలా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీపీవో స్వాతి మాట్లాడుతూ, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అనేది విద్యను మానుకున్నవారికి తిరిగి అవకాశాన్ని కల్పించే ఉత్తమ వేదిక. వ్యక్తిగత పరిస్థితుల వలన లేదా సామాజిక ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు ఆపిన వారు టాస్ ద్వారా 10వ తరగతి లేదా ఇంటర్ పూర్తి చేసుకోవచ్చు. ఇది ఒక సుద్ది అవకాశంగా ఉపయోగించుకోవాలి. అలాగే, టాస్ ద్వారా విద్యను కొనసాగించదలచిన అభ్యర్థులకు ఆన్లైన్ మరియు ఆఫ్‌లైన్ మోడ్‌లో పాఠాలు, గైడెన్స్, మరియు పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఓపెన్ స్కూల్ ప్రాముఖ్యత, దాని వినియోగం, మరియు భవిష్యత్తులో విద్య ద్వారా ఎదగాలనుకునే వారి కోసం ఇది ఒక ఆశాజ్యోతి అని ప్రతిపాదించారు. చదువు మధ్యలో మానేసిన వారు, లేదా పరీక్షల్లో విఫలమైనవారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. తెలంగాణ ఓపెన్ స్కూల్ వారి కోసం పునఃవిద్యావకాశం కల్పిస్తోంది. కనీసం 14 సంవత్సరాలు నిండినవారు పదవ తరగతిలో చేర్చుకోవచ్చు. అలాగే 15 సంవత్సరాలు నిండి పదవ తరగతి పూర్తిచేసినవారు




ఇంటర్మీడియట్‌లో చేరవచ్చు. ఇది అనేక వర్గాలకు ఎంతో ఉపయోగపడుతుంది, అని అన్నారు. అలాగే, మహిళలు, వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ వృత్తులవారు, మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఇది ఒక గొప్ప అవకాశం. వారానికి కేవలం మూడు సెలవు రోజుల్లో తరగతులు జరుగుతాయి. ఇష్టమైన ఐదు సబ్జెక్టులతో చదువు కొనసాగించవచ్చు. గతంలో పాసైన సబ్జెక్టుల మార్కులు బదలాయించుకునే సౌలభ్యం, ఉచిత పాఠ్యపుస్తకాలు, వృత్తి విద్య ఎంపిక వంటి అనేక వెసులుబాట్లు ఉన్నాయి, అని వివరించారు. మరింతగా, గరిష్ట వయో పరిమితి లేదు. టీజీ ఓఎస్ సి ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, మాజీ సైనికుల పిల్లలకు ప్రత్యేక ఫీజు రాయితీలు



కల్పించబడతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఓపెన్ విద్యపై ప్రజల్లో అవగాహన పెరిగి, చదువును కొనసాగించాలనుకునే వారికి మళ్లీ ఆశ కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల విద్యాధికారులు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు, వాలంటీర్లు, మరియు విద్యార్థి ప్రతినిధులు సి ఓ లో, డి ఈ ఓ, ఆర్పీలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్‌తో మైనార్టీలకు లాభం చేకూరుస్తారా

### - భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు

**కోరుట్ల, జూలై 30(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ పేరుతో బీసీలను మోసం చేస్తుందని దీనిని సమస్త బీసీలందరూ గమనించి 10 శాతం ఇచ్చే రిజర్వేషన్ బీసీలకు కాదని మైనారిటీల కోసం బీసీలను పావుగా వాడుకుంటున్నారని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు ప్రశ్నించారు. బుధవారం కోరుట్ల పట్టణం లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ సర్కార్ నిర్వహించిన బీసీ కుల గణనలో బీసీలు ఎలా తగ్గారు.

ఎలాంటి నీచమైన కుట్రలకు పాల్పడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని మీ కుట్రలను త్వరలోనే ప్రజలు గమనించి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో అధికంగా ఉన్న బీసీలు ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ చేసిన సర్వేలో ఎలా తక్కువ అయ్యారని ప్రశ్నించారు. బీసీ లు గతం లో 56 శాతం ఉన్నప్పుడు ఇప్పుడు 45 శాతం ఎలా తగ్గిపోయారని బీసీలపై సవతి తల్లి ప్రేమ మాదిరి అబద్ధపు అసత్యపు ప్రచారాలతో 42 శాతం ఇస్తానని ఇప్పుడు అందులో 10 శాతం మైనారిటీ లను కలపడం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎలా అవుతుంది ? ఎప్పటికీ ఈ ప్రతిపాదనను భారతీయ జనతా పార్టీ ఒప్పుకునే ప్రసక్తే లేదని, చేతకాక ఓట్ల కోసం అబద్ధపు ఆరోపణల ద్వారా దీనిని బీసీ రిజర్వేషన్‌గా ఎందుకు ప్రచారం చేస్తున్నారని దీనిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులందరూ కులాల కతీతంగా పార్టీల కతీతంగా వ్యతిరేకించవలసిన సమయం ఆసన్నమైందని ఇలాంటి చౌకబారు ఆరోపణలు మానుకొని బీసీలను అమాయకులని మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని వాడుకుని ఇప్పుడు కూడా పూర్తిస్థాయిలో అమాయకులను చేసి మోసగించే ప్రయత్నం చేస్తే మేల్కొన్న బీసీ నాయకులు ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.



మండిపడ్డారు.

బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పిన బీజేపీ మాట తప్పే ఆలోచన కళలో కూడా లేదని స్పష్టం చేశారు. ఆగస్ట్ 2 న తేదీన ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నా కు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా బీసీ బంధువులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇన్నాళ్లు బీసీలను ఓటు బ్యాంకుగా

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, ఇందూరి తిరుమల వాసు, తాజా మాజీ కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్, పెండెం గణేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలల చందు, భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో అంకురంపై అవగాహన

**కోరుట్ల, జూలై 30(వార్త వేదిక సూర్య):** జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం నిర్వహిస్తున్న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం అంకురం అందులో భాగంగా బుధవారం రోజున కోరుట్ల రూరల్ ఎకిన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల లో ఉన్న పిల్లలికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం బృందం సభ్యులు మాట్లాడుతూ,లింగ సమానత్వం గురించి, లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం పరిష్కారం) చట్టం - 2013 , మానసిక ఆరోగ్యం గురించి, చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి, అనేదాన్ని గురించి ఋతు పరిశుభ్రత పై అవగాహన భేటీ బచావో భేటీ పడావో, గురించి వివరించారు ,ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు, ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరిస్తూ ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి, మరియు చదివించాలి అనే విషయాలు అవగాహన కల్పించారు,హక్కులు చట్టాల గురించి కూడా వివరిస్తూ, మహిళ హక్కులు రక్షణల గురించి వారికి కెరీర్లో ఎలా ఎదగాలి అంశం అనే దాని గురించి వివరించారు, పోస్కో




చట్టం గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ సర్వీసెస్ గురించి,సఖి అందించే సేవలు గురించి, సైబర్ నేరాల గురించి, వాటి వలన కలిగే అనర్థాల నుండి ఎలా బయటపడాలి విషయాలు వివరించడం జరిగింది, సఖి మహిళ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 గురించి వివరించారు,.షి టీమ్ నెంబర్ గురించి,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రావు జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం ,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, చైల్డ్ హెల్ప్‌లైన్ కేసు వర్కర్ రాజేశం, తేజస్ ఫౌండేషన్ మెంబర్ రాధ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, జూలై 30(వార్త వేదిక సూర్య):** కోరుట్ల నియోజకవర్గం మెట్టుపల్లి పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణా రావు బుధవారం రోజున సందర్శించారు.

ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అన్ని వసతులు కల్పిస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పిల్లలకు నాణ్యమైన పోషకాహా రాన్ని అందించడానికి నూతన మెనూ అమలులోకి తెచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జట్టిలింగం అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.





## దశదినకర్మలో నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపురం, జులై 30(వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలో చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేశెట్టి దశరథ తల్లి సరోజన గారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మాజీ సర్పంచ్ శిలిలమెట్ల శ్రీహరి ఈ కార్యక్రమంలో రాచకొండ రవి, గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, రాసాల వెంకటేష్ సాగర్, ఉప్పల శ్రీనివాస్, గుండమల్ల సతీష్,చిలువేరు శంకర్, రాచప్ప సమితి కన్వీనర్ బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు వీసం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూరు నూతన ఎస్సైగా డి.అశోక్ బాధ్యతలు స్వీకరణ

**మోటకొండూర్, జులై 30(వార్తా వేదిక సూర్య):**



మోటకొండూరు మండల సబ్ ఇన్స్పెక్టర్గా డి.అశోక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సిసిఎస్ ఎల్బి నగర్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ అశోక్ మోటకొండూరుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్ సిసిఎస్ ఎల్బి నగర్కు బదిలీపై వెళ్లారు. నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన అశోక్ మాట్లాడుతూ... మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మండల ప్రజలు,పలు పార్టీల నాయకులు,పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

## గొర్రెలకు టీకాల పంపిణీ

**మోటకొండూర్, జులై 30(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని తేర్యాల గ్రామంలో గొర్రెలకు బ్లుటంగ్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి



డాక్టర్ శ్రీకాంత్, బి.శ్రీశైలం, ఎల్ఎస్ఎఈ మహేందర్, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, రైతులు, మోతే గణేష్, మంత్రి ముత్యాలు, కోరే సత్తయ్య, మోతే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్.కార్యకర్తల సమావేశంలో జేబు దొంగల చేతివాటం...

**మోత్కూరు: జులై 30 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమాట్ల గ్రామంలో బి.ఆర్.ఎస్ బుధవారం నిర్వహించిన మోత్కూరు, అడ్డ గూడూరు మండలాల ఒక్క కార్యకర్త సమావేశంలో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బి.ఆర్.ఎస్ కార్యకర్తల జేబులోంచి దొంగలు



చేతివాటం ప్రదర్శించారు.మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన నర్సింహ్మా 3000 రూపాయలు, అడ్డగూడూరు మండలం , డి.రేపాక గ్రామానికి చెందిన బండారు వీరస్వామి 1600 శ్యామల ఎల్లయ్య 1000 రూపాయలు, బొడ్డుగూడెం గ్రామానికి చెందిన దండం పల్లి సోమయ్య 5000 రూపాయలు జానకిపురం గ్రామానికి చెందిన వడ్లకొండ సుధాకర్ 8000 రూపాయలు పోయినట్లు బాధితులు విలేకరులతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు.

## నూతన ఎస్సై సంజీవ రెడ్డికి సన్మానం

**గట్టుప్పల, జులై 30(వార్తా వేదిక సూర్య):**
గట్టుప్పల మండల నూతన ఎస్సై ఎం సంజీవరెడ్డి ని కలిసి సన్మానించిన టీయూడబ్ల్యూజె 143 మండల అధ్యక్షుడు జర్నలిస్ట్ వెలుగు పేపర్ వర్కల అశోక్ నేత వార్త వేదిక సూర్య పేపర్ రిపోర్టర్ చేరుపల్లి రమేష్ నేత.ఎస్సై ను సన్మానించారు. ప్రజల సమస్యల పరిష్కరంలో పోలీసు శాఖ సహకారం ఉంటుందని ఎస్సై తెలిపారు.






# సామాజిక భద్రతా పథకాల్లో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

**- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్**

**బొమ్మలరామారం, జులై 30(వార్తా వేదిక సూర్య):** ప్రజా సంక్షేమాన్ని ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సామాజిక భద్రతా పథకాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ బ్యాంకుల ఖాతా ఉండడం ద్వారా సామాజిక పథకాలు పొందగలుగుతారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో కెనరా బ్యాంకు వారి సౌజన్యంతో జిల్లా లీడ్ బ్యాంక్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (SST) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత " జన సురక్ష ఇన్సూరెన్స్ పథకాల పై అవగాహన "కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిఎం ఎం. సుప్రభాత్ , ఏజిఎం లక్ష్మీ శ్రావ్య లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకుల ద్వారా అందించే సామాజిక భద్రతా పథకాలు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకుల ద్వారా చిన్న మొత్తాలను పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్ అవసరాలు తీర్చడానికి ఉపయోగపడతాయనిఅన్నారు. కుటుంబానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళిక తయారు చేసుకోవడం, పొదుపు లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన బ్యాంకు ల్లోనే దాచుకోవాలని, ఆర్థిక క్రమశిక్షణతో క్రెడిట్ స్కోర్ పెంచుకోవాలని, రుణాలను బ్యాంకుల్లోనే తక్కువ వడ్డీకే పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవన్ జ్యోతి, సుకన్య సమృద్ధి యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసాల ద్వారా ఖాతాదారులు ఎక్కువగా నష్టపోతున్నారని ,సైబర్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం జన సురక్ష భద్రత ఇన్సూరెన్స్ పథకాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జన సురక్ష పథకాలను నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలతో పథకాలపై అవగాహన అంశాలను చర్చించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జిఎం కె. కృష్ణ శర్మ, ఎస్బిఐ ఏజీఎం సతీష్, టిజిబి ఆర్ ఎం ఆశలత, ఎల్ డి ఎం శివరామకృష్ణ, ఎస్ఎస్టి సిఎఫ్ఎల్ పిడి వి. ఆంజనేయులు, అడిషనల్ డి ఆర్ డి ఓ జంగారెడ్డి, డిపిఎం ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్ గూదే బాల నర్సయ్య, ఎంపీడీవో రాజా త్రివిక్రమ, ఏపిఎం రమణ, ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎఫ్ ఎల్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, డిస్టిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య స్వప్న, మండల సిబిఐ,టిజిబి బ్యాంకు మేనేజర్లు అంజన్ కుమార్, పి.శిల్ప, కీసర ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, నాగరాజ్, కౌన్సిలర్లు ఉమ,భాను, నవీన్, బ్యాంక్ సిబ్బంది శ్రీధర్, నరేష్, బ్యాంక్ కరస్పాండెంట్లు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్నికైన కురిమిద్ద శ్రీనివాస్‌కు హర్షం వ్యక్తం చేసిన డా.ఆర్.బి.రాములు

**సంస్థాన్ నారాయణపురం, జులై 30(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ సాయుధ పోరాట వారసత్వంతో ఎర్రజెండా నాయకత్వంలో అలుపెరుగని పోరాటాల నిర్వహిస్తూ. బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడు గూడు భూములను దక్కాలని ధరలో భూస్వాములు పెత్తందారి వ్యవస్థపై పోరాటం చేసిన 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులై కోతులాపురం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన కురిమిద్ద శ్రీనివాస్ భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా వలిగొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ, (సి పి ఐ) జిల్లా నాలుగవ మహాసభ లో ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ. భారత కమ్యూనిస్టుపార్టీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రాణంగా భావిస్తూ ప్రజలకు కన్నీళ్లను కష్టాలను తన ఆట పాటతో చైతన్యం పరుస్తూ ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహిస్తూ రాష్ట్ర ప్రజా నాట్య మండలి అధ్యక్షునిగా కొనసాగుతూ విప్లవోద్యమంలో బాటలో అమరులైన అమరవీరుల ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాటాలలో భాగమై సాగుతున్నానని అన్నారు .



ఎందరో కమ్యూనిస్టు యోధుల నడిచిన విప్లవ బాటలలో ప్రహించిన వారి వారసత్వంతో కామ్రేడ్ ధర్మ బిక్షం. ఉజ్జిని నారాయణరావు దొడ్డ నర్సయ్య. దొడ్డ నారాయణరావు ఉజ్జిని నారాయణరావు. పల్లె లక్ష్మారెడ్డి పల్లె జంగారెడ్డి. గులాం రసూల్, ఉయ్యాల మల్లయ్య, కురిమిద్ద లింగయ్య .మందడి సత్తిరెడ్డి. ఎల్లంకి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు అమరజీవి మహమ్మద్ నిసార్ ఆశయాలకు అనుగుణంగా క్రమ శిక్షణరహితంగా ఉద్యమాలు నడుపుతూ భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్నిక కావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. రాచకొండ ప్రాంతంలో .ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ . క్షిపణి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పాల్గొని విజయవంతం చేయడానికి నా వంతు సహకారం చేయడం జరిగిందన్నారు. రాచకొండ ప్రాంతంలో బడుగు బలహీన గిరిజన వర్గాల ప్రజలను బాల కార్మికుల వ్యవస్థను రద్దు చేయాలని డ్వాక్రా సంఘాలు మహిళలతో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా కళా ప్రదర్శనలు చేసి గిరిజన ప్రజలను చైతన్య పరచడంలో ముఖ్య పాత్ర వహించడం జరిగిందని అన్నారు ఆడపిల్లల అమ్మకాల పైన గృహహింస. వరకట్నపు వేధింపులు, బాల్యవివాహాల పై అనేక వీధి నాటకాల ద్వారా ప్రదర్శన ఇవ్వడం జరిగింది.

తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల. సందర్భంగా వీర తెలంగాణ చరిత్రను కండ్లకు కట్టినట్లుగా ప్రదర్శన చేయడంలో ప్రజానాట్య మండలి ముందు వరుసలో ఉందని అన్నారు.

పేద ప్రజలకు అండగా ఉంటూ వారి యొక్క సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తూ ఎర్రజెండాల పక్షాన నిలబడి పోరాడే శక్తిని కూడగట్టుకునే ఉద్య మాలు నిర్వహిస్తానని తెలిపారు. నాకు సహకరించిన భారత కమ్యూనిస్టు పార్టీ కుటుంబ సభ్యులందరికీ విప్లవాభివంద నాలు తెలియ జేస్తున్నాను అన్నారు.

## సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక..

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి..**

**పార్టీ బలోపేతంతో పాటు ప్రజా, రైతు, కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాం..**

**విజయవంతంగా ముగిసిన సిపిఐ జిల్లా 4వ మహాసభలు..**

**జిల్లాలోని ప్రధాన సమస్యలపైన 15 తీర్మాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన జిల్లా మహాసభ..**

**విలేఖరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి..**




**యాదాద్రి భువనగిరి, జులై 30(వార్తా వేదిక సూర్య):** రానున్న రోజుల్లో సిపిఐ పార్టీని యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్మాణ పరంగా బలోపేతం చేసి, మహాసభలో చేసిన 15 తీర్మానాలపై భవిష్యత్తులో పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని, స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోజున భువనగిరి పట్టణంలోని రాఘవేంద్ర బ్యాంకెట్ హాలో నిర్వహించిన వేలేఖరుల సమావేశం నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ

వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో నిన్న 29 జూలై 2025 నాడు జరిగిన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలో ముఖ్య అతిధులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోద శ్రీరాములు హాజరైనారని రాష్ట్ర నాయకత్వం సమీక్షంలో 17 మంది కార్యవర్గ సభ్యులుగా మరియు 45 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అందులో సిపిఐ జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులుగా బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండి ఇమ్రాన్, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, బచ్చనగోని గాలయ్య, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, చిగుర్ల లింగం, కురిమిద్ద శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగిందని ఈ మహాసభల్లో జిల్లాలోని ప్రధాన సమస్యలపై చర్చించి 15 తీర్మానాలు చేశామని, తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని రాష్ట్ర నాయకత్వం ప్రకటించారని యానాల దామోదర్ రెడ్డి తెలిపారు.

విలేఖరుల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, ఉప్పల శాంతి కుమార్, మూల పోచయ్య, వడ్లకొండ భారతమ్మ, మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు గనబోయిన వెంకటేష్, పులిపలుపుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.






## నిరుపేద కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం చేసిన బండమీది కిరణ్ కుమార్ బిజెపి

**సంస్థాన్ నారాయణపురం, జులై 30(వార్తా వేదిక సూర్య):** మండలంలోని పుట్టపాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సుక్క జలంధర్ కుటుంబానికి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ కుమార్ 5000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సహాయం చేయడానికి కులం మతం అడ్డురాదు మనసుంటే మార్గాలెన్నో ఉంటాయని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవుని లక్ష్యంగా పనిచేస్తూ మంచి మనసున్న వ్యక్తిగా మిగిలిపోతారు అన్నారు. సహాయం చేయకపోయినా ఎదుటివారిని అవహేళనతో గురి చేయకూడదు ఆపదలో ఉండే వారిని ఆదుకునే ఆలోచన రావాలి. కానీ మన దేశంలో మనిషిని మనిషినిగా పీల్చుకుని తినే మానవ మృగాలు ఉన్నంతకాలం మన దేశం మన గ్రామాలు అభివృద్ధి చెందలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. బండమీది రాజు. కోలను నరేష్. మేకల గణేష్. గ్రామ ప్రజలు ఏర్పుల మహేష్. నర్సింహ్మా, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు

## కె.జి.బి.వి.లో స్పాట్ అడ్మిషన్లు ఆగస్టు 2 వరకు గడువు

**మోత్కూరు, జులై 30 (వార్త వేదిక సూర్య):** కస్తూర్బా గాంధీ విద్యాలయం, జూనియర్ కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి 6వ తరగతి లో 15సీట్లు, 7వ తరగతి లో 5సీట్లు జూనియర్ కళాశాల లో సి.ఈ.సి. గ్రూప్‌లో 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ యాదమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు, స్పాట్ అడ్మిషన్ల కొరకు ధ్రువీకరణ పత్రాలు టి.సి. బోనఫైడ్ , ఆధార్, టెన్త్ మార్కుల మెమో, 3 పాస్ ఫోటోలు తీసుకొని 02-08-2025 సాయంత్రం 5గంటలలోపు తమ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**మోత్కూరు, (జులై 30 వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న మల్లెబోయిన ప్రేమలత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఇండ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో, తగిన సామాగ్రి అందుతుందా



...కార్మికులు యథాతథంగా పనులు కొనసాగిస్తున్నారా అనే అంశాలపై విచారణ జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సురక్షిత ఇండ్లను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు పొందిన లబ్ధిదారులు వేగంగా నిర్మాణాలను పూర్తిచేసుకోవాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులు సమర్పిస్తే వెంటనే డబ్బులు మీ ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జ్యోతి, మున్సిపల్ కమీషనర్ కె.సతీష్ కుమార్ రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.








## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**పాల్గొన్న ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎనబోయిన జహంగీర్ ముదిరాజ్, సభ్యులు**

**భువనగిరి, జులై 30(వార్తా వేదిక సూర్య):** ముదిరాజ్ కులస్తులందరికీ ముదిరాజ్ సంఘం ఎప్పుడు తోడుగా ఉంటుందని బహార్ పేట్, ఎల్బీనగర్, రాంనగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎనబోయిన జహంగీర్ ముదిరాజ్ అన్నారు . యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని 9వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన కాగితాల భాస్కర్ ముదిరాజ్ ఎటువంటి మరణించారు వారి కుటుంబానికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆరువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎనబోయిన జహంగీర్ ముదిరాజ్ ,సభ్యులు శ్రీ సాయి, బండి మహేష్, బి శంకర్, ప్రవీణ్ ,వినోద్ ,సంతోష్, శ్రీకాంత్ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి ఆర్థిక సహకారంతో

## మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

**మోటకొండూరు, జులై 30(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన గజరాజు రేణుక కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి రెడ్డి



సహకారంతో 50 కేజీల బియ్యాన్ని, మృతురాలి కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్, సినీయర్ నాయకులు ఓర్సు యాదగిరి,పంతుల రవీందర్,యం. డి పాషా, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజబోయిన రంజిత్, ప్రధాన కార్యదర్శి దేవరాజు సిద్దిరాములు, కంచర్ల మధు, ఆడెపు శ్రీరాములు, దేవరాజు పోచయ్య, గుర్రాల వెంకన్న, అన్నెబొయిన కనకయ్య, గుర్రాల నర్సింహ్మ,గంధమల్ల యాదగిరి, పల్లపు లక్ష్మయ్య మరియు కుంటుబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు ...

## రజక సంఘం మండల నూతన అధ్యక్షుడిగా ఐతరాజు బిక్షపతి

**భూదాన్ పోచంపల్లి,జులై 30(వార్తా వేదిక సూర్య):**



భూదాన్ పోచపల్లి మండల రజక సంఘం నూతన అధ్యక్షుడుగా ఐతరాజు బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. బుధవారం రజక సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా ఐతరాజు బిక్షపతి, గౌరవ అధ్యక్షులుగా చేరాల ప్రకాష్, గౌరవ సలహాదారులు చింతల శ్రీశైలం, ఉపాధ్య క్షులుగా గోరుగంటి రవీందర్, చే రాల లింగయ్య , మండల ప్రధాన కార్యదర్శిగా లింగాల మధు, సాహయ కార్యదర్శిగా చింతల ఉపేందర్ , కోశాధికారిగా లింగాల సురేష్, గౌరవ సభ్యులుగా చే రాల నరసింహ , కార్యవర్గ సభ్యులుగా పగడాల యాదగిరి , ఆమని గంటి బాలరాజు , సంగెం గణేష్, ఏంజాల కృష్ణ, ఎర్రబోతు మహేష్, కల్కురి పాండు, లింగాల శ్రీనివాస్, పెద్దిరెడ్డి వెంకటేష్, చే రాల బుచ్చయ్య, గోరుగంటి దశరథ, తదితరుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా ఫకీరు యాదిరెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జులై 30(వార్తా వేదిక సూర్య):** కిసాన్ సెల్ అధ్యక్షుడిగా భూదాన్ పోచంపల్లి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన ఫకీరు యాదిరెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డిల చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఫకీర్ యాదిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కల్పిస్తాన ని , రైతుల సంక్షేమ కోసం కృషి చేస్తానని అన్నారు. తన నియామకం కోసం కృషి చేసిన పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి , జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి , మండల నాయకులు కాసుల అంజయ్య, నోముల బస్వారెడ్డి, భారత లవ కుమార్, కొట్టం కర్ణాకర్ రెడ్డి, బొబ్బల జితేందర్ రెడ్డి, ఇట్ట మోని మహేష్,అని రెడ్డి జగన్ రెడ్డి ,నరసింహ ,తోట శ్రీనివాస్, చింతల శ్రీశైలం, సామల సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# స్వర్ణగిరిలో శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ

**యాదాద్రి భువనగిరి/స్వర్ణగిరి, జులై 30(వార్తా వేదిక సూర్య):** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయు డైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణా లతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మ వారికి నిత్యార్చనలు పూర్తి అయిన తరువాత,నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని



ఆనంద పరవశులైనారు.ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హావనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహొత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహొత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజల సహకరించాలి

### మోటకొండూరు నూతన ఎస్సై డి.అశోక్

### ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రజలకు యువతకు అవగహన కార్యక్రమం

### అనంతరం వాహనాల తనిఖీ వాహనదారులకు పలు సూచనలు

**మోటకొండూరు, జులై 30(వార్తా వేదిక సూర్య):** శాంతిభద్రతల పరిరక్షణకు మోటకొండూరు మండలంలోని ప్రజలు ,యువత ,నాయకులు సహకరించాలని మోటకొండూరు నూతన ఎస్సై డి అశోక్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఆయన గ్రామ ప్రజలకు ,యువతకు ,వాహనదారులకు, బాటసారులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, సీసీ కెమెరాలు, మూఢనమ్మకాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముత్తిరెడ్డిగూడెం చౌరస్తా వద్ద వాహనా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ లో ఓటీపీలు ఇతరులకు షేర్ చేయరాదని, గ్రూపుల్లో వచ్చే లింకుల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో దొంగల





బెడద ఉండే అవకాశం ఉన్నందున ప్రయాణికులు బాటసారులు అప్రమత్తంగా ఉండాలని బ్యాగులు తదితర సామాగ్రి జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు.

మండలంలోని యువత డ్రగ్స్,చెడు వ్యసనాలు, ఆన్లైన్ బెట్టింగ్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి గ్రామంలో మీరే వాలంటీర్లుగా ఉంటూ గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా బాధ్యతగా చూసుకోవాలనీ ఏదైనా జరిగితే పోలీసు వారికి సమాచారం ఇచ్చి వారికి సహకరించాలని కోరారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాహన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మండలానికి ప్రశాంత వాతావరణంలో ఉంచడానికి నాతో పాటు మండల పోలీసు సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటుందని మీ గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించిన,అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలీసువారికి సమాచారం ఇచ్చి సహకరించాలని అత్యవసర పరిస్థితులలో 100,112 టోల్ ఫ్రీ సేవలు వినియోగించు కోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జాన్ రెడ్డి, మధు, చారి, ప్రదీప్, గ్రామ ప్రజలు గుర్రాల రవి,గుర్రాల మల్లయ్య,యువత తదితరులు పాల్గొన్నారు.


# గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**మోత్కూరు, (జులై 30 వార్త వేదిక సూర్య):**

గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు.. బుధ వారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన "అమ్మకు భరోసా "కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోత్కూరు లో ఎంపిక చేసిన గర్భిణీలకు డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ మనోహర్, తహశీల్దార్ పి.జ్యోతి మున్సిపల్ కమీషనర్ సతీష్ పోషకాహార కిట్లను (న్యూట్రిషన్ కిట్స్) పంపిణీ చేశారు. కలెక్టర్ హనుమంతరావు తానే స్వయంగా గర్భిణీల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్యసౌకర్యాలపై కుప్తంగా మాట్లాడారు.

వేముల సమ్మక్క అనే గర్భిణీ ఇంటికి వెళ్లిన కలెక్టర్, ఆమె భర్త వేముల శ్రీనివాస్‌తో మాట్లాడారు. వారి కుటుంబ పరిస్థితిని తెలుసు కున్న అనంతరం న్యూట్రిషన్ కిట్ అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి



వైద్యసేవలు ఎలా ఉన్నాయని, అడిగి తెలుసుకున్నారు. మందులు సమయానికి అందుతున్నాయా, ఆసుపత్రికి వెళ్లేందుకు ఏలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అనే విషయాలపై ప్రశ్నించారు. గర్భిణి సమాధానం ఇస్తూ అంగడివాడి పౌష్టికాహారం, గుడ్లు, సకాలంలో ఇస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం మంచిగానే అందుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేయించుకుంటే అన్ని రకాల వైద్య సహాయాలు ఉచితంగా లభిస్తాయని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చు తప్ప, అత్యవసర సేవలు అందుబాటులో ఉండకపోవచ్చ న్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై గర్భిణీలు పూర్తి భరోసా కలిగి ఉండాలని సూచించారు.అమ్మకు భరోసా కార్యక్రమం ద్వారా గర్భిణీలకు పోషకాహారం, వైద్య పరంగా అవగాహన కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసాదాలు జరిగే విధంగా అన్ని రకాలుగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీ.హెచ్.సి.డాక్టర్లు హేమంత్ కుమార్,, అమరావతి, జ్యోతి, దేవకి, సిహెచ్ఓ, ఊర్మిళ హెచ్.ఎస్, ఏ.ఎన్.ఎం.లు సైదమ్మ, రేణుక, ఆశ వర్కర్ జ్యోతి, అంగన్వాడి టీచర్ యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు సంజీవని మూలిక లాంటిది

### ప్రజాపాలనలో ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలి

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**(యాదాద్రి భువనగిరి స్టేట్ బ్యూరో) జులై 30 వార్త వేదిక సూర్య**

ప్రతి పేదవారికి రేషన్ కార్డు ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తదనుగుణంగా ప్రభుత్వం గొప్ప ఆలోచనతో నూతన రేషన్ కార్డులు ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.

బుధవారం రోజు గుండాల మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలసి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్దిదారులకు 6 కిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేద వారు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునేవారు, ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేదవారు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పనతో ముఖ్యమంత్రి ఏ బియ్యం తింటున్నారో అదే బియ్యం ప్రతి పేదవారు సన్న బియ్యంతో కడుపునిండా తినాలని గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఇంకను ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే మీసేవ ద్వారా దరఖాస్తు





చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో కొత్తగా పెళ్లయిన, పిల్లలు పుట్టిన వారిని రేషన్ కార్డులు చేర్చాలంటే అనుమతించలేదని ఈ ప్రభుత్వం వచ్చినాక రేషన్ కార్డులో లబ్ధిదారులు నమోదుకు నిరంతర ప్రక్రియగా చేపట్టామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి తెల్ల రేషన్ కార్డు అవసరమని ఆలోచించి ,ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నూతన రేషన్ కార్డులు పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పేదవారి సొంతింటికల నెరవేర్చేందుకు అర్హులైన ప్రతి లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఇల్లు కట్టుకునేందుకు జిల్లా యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో ఎంతో కృషి చేస్తున్నారని, లబ్ధిదారుల దగ్గర డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్లు ఇప్పించి ఇంటి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూస్తున్నారన్నారు.

జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ..రేషన్ కార్డ్ తీసుకోవడం పేదల కల అని గత 10 సంవత్సరాల నుండి ఎదురుచూసిన వారి కల నెరవేరిందన్నారు.ఇది నిరంతర ప్రక్రియ ఎవ్వరు అధైర్య పడవదన్నారు. ప్రతి పథకానికి రేషన్ కార్డు అర్హత అని ,ప్రభుత్వం ప్రతి పథకానికి మహిళలకు ప్రాధాన్యం చేసుకొని అమలు చేస్తోందన్నారు.గుండాల మండలంలో కొత్తగా 512 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవారు తమ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

ఇప్పటి వరకు ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వారు ఆగష్టు మొదటి వారంలో త్వరగా మొదలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలి

### - రాజకీయ పార్టీ నాయకులకు కలెక్టర్ సూచన

**యాదాద్రి భువనగిరి, (జులై 30 వార్త వేదిక సూర్య):** వివిధ పార్టీలకు సంబంధించిన వారిని ప్రతి పోలింగ్ కేంద్రమునకు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని వారి యొక్క వివరాలను సమర్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు కలెక్టర్ ఛాంబర్లో తుది ఓటర్ల జాబితా కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సూచనలను, అభిప్రాయాలను స్వీకరించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 257 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అందులో పురుషులు 1,09,820 మంది, మహిళలు 1,12,830, ఇతరులు ఒక్కరు చొప్పున ఉన్నారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అందులో పురుషులు 1,18,297 , స్త్రీలు 1,19,931 , ఇతరులు 20 చొప్పున ఉన్నారని, మొత్తం కలిపి 4,60,899 ఓటర్లు ఉన్నార న్నారు. తుది ఓటర్ల జాబితా అనంతరం1.1.2025 నుండి 30.7.2025 వరకు 15,689 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. అందులో 9,106 ఆమోదించడం జరిగిందన్నారు. 5,397 దరఖాస్తులు తిరస్క రించడం జరిగింది.1186 దరఖాస్తులు విచారణలో ఉన్నాయన్నారు.



ఈ కార్యక్రమంలో, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.




## నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

దేవరకొండ జూలై 30 (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండలం బోటిమీద తండాకి చెందిన బి ఆర్ ఎస్ పార్టి నాయకులు



నేనావత్ జైపాల్ నాయక్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అక్కంపల్లి రిజర్వాయర్ ముంపు గురైన ఎస్సీలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

దేవరకొండ, జూలై 30(వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం పీఏ పల్లి మండలం ఏఎమ్ఆర్పి ప్రాజెక్టు అక్కంపల్లి రిజర్వాయర్ ముంపుకు గురై న ఎన్టీఆర్ కాలనీ గుడిసె వాసులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వంనీ డిమాండ్ చేశారరు పీఏ పల్లి మండలం అక్కంపల్లి ఎన్టీఆర్ కాలనీ శాఖ



సమావేశం అనంతరం గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న నివాసుల సందర్శించి అనంతరం ఆనంద్ మాట్లాడుతూ అక్కంపల్లి రిజర్వాయర్ సి పేజ్ వాటర్ కు ముంపు గురైన అక్కంపల్లి గ్రామం కొంతమంది కుటుంబాలకు పునరవాస బెనిఫిట్ ఇచ్చి కొంతమందికి దాదాపు 63 లబ్ధిదారులకు బెనిఫిట్ ఇచ్చి టెక్నికల్ ప్రాబ్లం తో పునరవాసం కింద ఇంటి స్థలం కేటాయించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు కొంతమంది ఆర్థికంగా ఉన్నవారు స్థలం కొని పక్కా గృహాలు ఏర్పాటు చేసుకొని వెళ్లిపోవడం జరిగింది ఆర్థిక స్తోమత లేని వారు ఎస్సీ కుటుంబం చెందిన 16 మంది గుడిసెలు వేసుకొని జీవన గడుపుతున్న దాదాపు 30 సంవత్సరాలు నుండి అధికారులు సమస్యలు పరిష్కరించలేదని తెలిపారు ప్రభుత్వం అధికారులు స్పందించి రిజర్వాయర్ ముంపు గురైన నిర్వాసితులకు ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య శాఖ కార్యదర్శి మండలి రాజశేఖర్ లక్ష్మమ్మ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు

## బుడిగ లచ్చయ్య మృతి బాధాకరం

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ, జూలై 30(వార్త వేదిక సూర్య): దేవరకొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన బుడిగ లచ్చయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం ముదిగొండ గ్రామంలో లచ్చయ్య మృత దేహానికి



పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మాజీ ఎంపీటీసీ కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, జైహింద్ రెడ్డి, రేపాని ఇద్దయ్య, జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ నల్ల ప్రదీప్ మృతి చాలా బాధాకరం

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ, జూలై 30(వార్త వేదిక సూర్య): దేవరకొండ మండలంలో నీ ముదిగొండ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నల్ల ప్రదీప్ మృతి చాలా బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం ముదిగొండ గ్రామంలో ప్రదీప్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో



జన్మించి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి అకాల మరణం గ్రామ ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు.ప్రదీప్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రదీప్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మాజీ ఎంపీటీసీ కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, జైహింద్ రెడ్డి, రేపాని ఇద్దయ్య, జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాలు వెంటనే ఇవ్వాలి : సిపిఎం

నల్లగొండ,జూలై 30(వార్త వేదిక సూర్య): నల్గొండ పట్టణంలోని 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు పనులు త్వరితగతిన పూర్తి చేసి లాటరీ ద్వారా ఎంపికైన వారికి ఇంటి పట్టాలు ఇచ్చి స్వాధీన పరచాలని, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు యం డి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో అశోక్ రెడ్డి ని కలిసి లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో అప్పటి ప్రభుత్వం నల్గొండ పట్టణం ఇల్లు లేని పేదల కోసం 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం ప్రారంభించింది 2023 జూలైలో నల్గొండ పట్టణంలో ఇల్లు లేని పేదలందరూ దరఖాస్తు చేయగా విచారణ చేసి అర్హులను ఎంపిక చేసినది. వార్డుల వారీగా అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో వీడియో రికార్డ్ చేస్తూ అర్హులందరినీ లాటరీ పద్ధతిలో 552 లబ్ధిదారులను గుర్తించింది. కానీ వారికి ఇప్పటివరకు స్వాధీనపరచలేదని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ మౌలిక



సదుపాయాలు లేకపోవడంతో లబ్ధిదారుల తరపున సిపిఎం అనేక ఆందోళనలు చేసిన ఫలితంగా ప్రభుత్వం రెండు కోట్లు కేటాయించి అంతర్గత రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాల కల్పన కోసం పనులు ప్రారంభించిందని అవి నత్తనడకన నడుస్తున్నాయని ఆరోపించారు. త్వరితగతిన మౌలిక సదుపాయాల పనులు పూర్తిచేసి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు 2017లో నిర్మాణం అయినందున శిథిలావస్థకు చేరుతున్నవి అర్హత కలిగి ఇండ్లు లేక పేదలు అవస్థలు పడుతున్నారు. రోజువారి పనులు చేసుకునే నిరుపేదలు అయిన వీరు ఇంటి అద్దెలు కట్టలేక కుటుంబాలు గడుపుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసి ఆగస్టు 15 నాటికి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అందుకోసం ఆగస్టు 5న కలెక్టరేట్ ముందు లబ్ధిదారుల కుటుంబాల అందరితో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు అధికారులు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీనపరచడానికి తగు చర్యలు తీసుకోవాలని లేనియెడల తర్వాత జరిగే పోరాటానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సాధనా కమిటీ కో-కన్వీనర్ గంజి నాగరాజు, కమిటీ సభ్యులు ప్రశాంతి, రాజేష్, గౌసియా, సిరాజుద్దీన్, విజయలక్ష్మి, జయమ్మ, వెంకటమ్మ, లక్ష్మి వెంకటేశం గిరిజ, లాజర్, పార్వతి, జాన్సన్ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత భరోసా అందరికీ ఇవ్వాలి

**తెలంగాణ చేనేత కార్మిక సంఘం గంజి మురళీధర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

నల్లగొండ, జూలై 30 (వార్తా వేదిక సూర్య): జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా అందరికీ ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలు తక్షణమే రుణమాఫీ చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలిపారు. బుధవారం హైదరాబాదులో చేనేత జౌళి శాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ చేనేత వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత భరోసా పథకం ద్వారా జియో టాక్ వేసిన ప్రతి మగ్గానికి ఎలాంటి షరతులు లేకుండా చేనేత కార్మికుడి కి అనుబంధ వృత్తుల కార్మికులకి చేనేత భరోసా పథకం అమలు చేయాలని, జియో టాక్ వేయని మగ్గాలకు కొత్తగా ఇప్పుడు జియో టాక్ వేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని అది వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని లక్ష కు పైగా రుణాలు ఉన్నా ,ప్రభుత్వం చేస్తానన్న లక్ష రూపాయలు వెంటనే మాఫీ చేయాలని, పవర్ లూమ్ కార్మికులకు రుణమాఫీ ప్రకటించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత కేంద్రాలలో సబ్సిడీతో నూలు డిపోలు ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. చేనేత, పవర్ లూమ్ కార్మికులకు ఇండ్లు లేని పేదలకు 120 గజాల స్థలం కొనుగోలు చేసి హౌస్ కం వర్క్ షెడ్ నిర్మాణానికి కేంద్రం 10 లక్షలు, రాష్ట్రం 5లక్షలు ఇవ్వాలని , ఇంటి జాగాలు కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని చేనేత కార్మికుల, సహకార సంఘాలలో ఉన్న వస్త్రాల నిలువలను ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని, 12 సంవత్సరాలుగా సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో సహకార సంఘాలని నిర్వీర్యం అయిపోతున్నాయని దాని ద్వారా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని , టెస్కోకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణమాఫీ చేయాలని, చేనేత, పవర్లూమ్ పేద కార్మికులందరికీ అంత్యోదయ కార్డులు ఇవ్వాలని. ప్రభుత్వం చేనేత, పవర్లూమ్ కార్మికులకు 8 గంటల పని దినంలో కనీస వేతనం 26000 అమలు



జరిగే విధంగా చట్టం చేసి అమలు చేయాలని, గతంలో అనేకమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు.

అధికారులు తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా జియో టాక్ కలిగిన కార్మికులందరికీ వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు చేనేత కార్మికుల పై సమస్యల పరిష్కారానికి తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని ,జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. చేనేత పవర్ లూమ్ కార్మికులందరూ పెద్ద ఎత్తున ధర్నా వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల సమన్వయ కమిటీ నలగొండ సూర్యాపేట జిల్లాల అధ్యక్షులు చిలుకూరి లక్ష్మీనరసయ్య రాపోలు సత్యనారాయణ, అప్పమ్ గోయల్, తదితరులు పాల్గొన్నారు.

# యువత గంజాయి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్**

నల్లగొండ,జూలై 30 (వార్తా వేదిక సూర్య): గంజాయి డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్ అరికట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర ఏడవ రోజు నల్గొండ పట్టణంలో రామగిరి సెంటర్లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర టీం లీడర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోనే అతిపెద్ద యువజన సంఘం గా ఉందన్నారు. అట్లాంటి డివైఎఫ్ఐ నేడు యువతను పట్టిపీడిస్తు బానిసలు చేస్తున్న గంజాయి డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను అరికట్టి యువతను చైతన్యం చేయడానికి సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో యువత నేడు పలు రకాల వ్యసనాలకు బానిసలు అవుతు సంఘవిద్రోహ శక్తులుగా




మారుతున్నారు. రోజు ఒక ప్రాంతంలో గంజాయి దొరుకుతుందన్నారు. యువత గంజాయి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, తమ లక్ష్యం వైపు ప్లాన్ ప్రకారం కష్టపడి సాధించాలన్నారు. ప్రభుత్వం,పోలీస్ శాఖ ప్రజలను సమన్వయం చేస్తూ వీటిని కట్టడి చేయాలన్నారు యాత్ర నల్గొండ నుండి చందనపల్లి మీదుగా తిప్పర్తి వైపు వెళ్ళింది. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్, గద్దపాటి సుధాకర్, వడ్డ గాని మహేష్,పాకల శశిధర్, రాజేష్,పాలది కార్తీక్, వేణు, గోపి మల్లేష్ నాయకులు ఆంజనేయులు,బి లింగరాజు,రాము, గణేష్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆహార భద్రత కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, జూలై 30(వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డులను సంబంధిత అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బ్రహ్మాండంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపట్టాం. గత పదేళ్ల పాలనలో ప్రజలకు బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే - కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం. 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారు - స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక మతిభ్రమించి,పిచ్చి కుక్క లాగా కేటీఆర్ ప్రవర్తిస్తున్నాడు. గత నిరంకుశ ప్రభుత్వాన్ని పడగొట్టి, ప్రజాపాలనా తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి గారిది. రేవంత్ రెడ్డి పేరు ఎత్తనిదే పూటగడవదన్నట్టు బూతులు, అబద్ధాలతో బావ, బామ్మర్దులు రెచ్చిపోతున్నారు. గడిచిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మీ పార్టీ పరిస్థితి ఏంటో చూస్కోండి.

గతంలో ఐఏఎస్ అధికారులను మీ కాళ్ళ దగ్గర కూర్చొపెట్టుకుని నిరంకుశంగా పాలించిన ప్రభుత్వం మీది. ప్రజాపాలనలో అధికారు



లను గౌరవిస్తూ, వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. అధికారుల సలహాలు పాటించకుండా నీ అయ్యా (కేసీఆర్ )సొంత తెలివితో కాళేశ్వరం కట్టడం వల్లే కూలిపోయింది. 3 ఏండ్ల తర్వాత కాదు 30 ఏండ్లు అయినా రాష్ట్రంలో తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి రాదు. రేవంత్ రెడ్డి దమ్మున్న మొగోడే కాబట్టి రాష్ట్రాన్ని పాలిస్తున్నాడు. మీరు ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేస్తే, ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ముఖ్యమంత్రి ప్రజాపాలనా కొనసాగిస్తున్నారు.



త్వరలో జరిగే లోకల్ బాడిలో ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవబోతున్నాం. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ-ప్రభుత్వ విద్యా పరిరక్షణ యాత్రను ప్రారంభించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు

నల్లగొండ,జూలై 30(వార్త వేదిక సూర్య): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ప్రభుత్వ విద్యా పరిరక్షణ కై, జూలై 30నుంచి ఆగష్టు 6 వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సైకిల్ యాత్ర జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ సెంటర్ లో



ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప ఆచరణ గడప దాటడం లేదని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8158స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.,రాష్ట్రంలో ప్రయివేట్ పాఠశాలలో చదువుకుంటున్న ఎస్ సి, ఎస్ టి, బి సి పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు కు పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలో వున్నా బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయి బిల్లులు సకాలంలో విడుదల చేయకుండా, ప్రయివేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ఇవ్వం, చదువు చెప్పలేమని విద్యార్థులును ఇబ్బంది పెడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నిద్రపోతున్నారా ? అని ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ హాస్టల్ గిరిజన గురుకుల పాఠశాలలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు పిట్టలా రాలిపోతున్నా ప్రభుత్వం కనీసం ఒక ప్రత్యేక కమిటీ వేసి విద్యార్థుల ఆత్మ హత్యలపై ప్రభుత్వం దృష్టి సారించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యం శాఖ మంత్రి ఉన్నారు .తప్ప విద్యా శాఖ మంత్రి లేరని, స్వయం గా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి వున్నా విద్యా రంగం పై సమీక్ష సమావేశం కూడా నిర్వహించలేని పరిస్థితి లో రాష్ట్ర ముఖ్యమంత్రి వున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్, గురుకులాలు అద్దె భవనాలలో విద్యార్థులు అలమటిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన కురిసినట్టు ఉందని అన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనంలో ఉన్న గురుకులాలకు, సంక్షేమ హాస్టళ్లకు స్వంత భవనాలు కట్టించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సైకిల్ యాత్రలు విద్యార్థుల దగ్గరికి వెళ్లి స్వయంగా విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసం ఎస్ఎఫ్ఐ చేస్తుందని అన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కారం అయ్యేందుకు భవిష్యత్తులో విద్యార్థులందరినీ



ఐక్యం చేసి పాలక ప్రభుత్వాలపైన సమరశీల విద్యార్థి పోరాటాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారప్ నరేష్, ఖమ్మంపాటి శంకర్ రాష్ట్ర ప్రభుత్వ సైదా నాయక్,కుంచం కావ్య, కోరే రమేష్, బుకింగ్ వెంకటేష్, మరుపాక కిరణ్,ముస్కు రవిందర్, స్పందన, సిరి, జగదీష్ జగన్ నాయక్ ,వీరన్న రాకేష్, సాయి, నవదీప్ ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## పిఎసిఎస్ డైరెక్టర్‌ను పరామర్శించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**తుర్కపల్లి, జూలై 30 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పార్వతీ బిక్షపతి, ములకలపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ దుంబాల రామచంద్రయ్య తల్లి దుంబాల ఎల్లమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను బుధవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సాగర్ల పరమేష్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ చెక్కల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరగదీడ్ల శ్రీశైలం నాయకులు భూక్య రవీందర్ నాయక్, మాజీ సర్పంచులు హరి నాయక్, ఇమ్మడి మల్లప్ప, మేకల బాలకృష్ణ ,భాస్కర్ నాయక్, లచ్చిరాం, లక్ష్మీనరసింహారెడ్డి, అంజిరెడ్డి, వంగరి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా పల్లె శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్, జూలై 30 (వార్త వేదిక సూర్య):** కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా చౌటుప్పల్ పట్టణానికి చెందిన పల్లె శేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 29వ తేదీన వలిగొండ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ 4వ మహాసభలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా విద్యార్థి సంఘం, చౌటుప్పల్ మున్సిపాలిటీ శాఖ కార్యదర్శిగా, చౌటుప్పల్ మండల పార్టీ కార్యదర్శిగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషిని పార్టీ జిల్లా నాయకత్వం గుర్తించి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగిందని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాకు అప్పగించిన బాధ్యతను



సక్రమంగా నెరవేరుస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నా ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, గోదా శ్రీరాములు కు శేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా జలమండలి కృషి

### డాక్టర్ జాల సత్యనారాయణ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి

**హైదరాబాద్, జూలై 30 (వార్త వేదిక సూర్య):**
జలమండలి అసిస్టెంట్ డైరెక్టర్ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిచిపెట్టి భూగర్భ జలాలను పెంచే లక్ష్యంగా జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఆదేశానుసారం నిరుపయోగంగా ఉన్న బోర్వెల్స్ గుర్తించి వాటిని ఇంజక్షన్ బోర్వెల్స్ గా మార్చి భూగర్భ జలాలను వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు అందులో భాగంగా నిరుపయోగంగా ఉన్న బోర్వెల్స్ ఫీజిబిలిటీని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు వర్షపు నీరు ఇంకెలా సరైన స్థలంతో పాటు



డ్రైనేజీ తో కలుషితం కాకుండా ఉండే ప్రాంతాలను ఎంపిక చేసి భూమి లోకి నీరు ఇంకెలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు ఎల్బీనగర్లోని పలు కాలనీలలో ఆయన ఈ సందర్భంగా పర్యటించడం జరిగింది. ఆయనతో పాటు సీడ్ స్వచ్ఛంద సంస్థ సీఈవో ఎస్ నాగ బ్రహ్మచారి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ టి సురేందర్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన కాలనీవాసులు

**ఎల్ బి నగర్, జూలై 30(వార్త వేదిక సూర్య):** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ సాయిబాబా గుడి రోడ్డు సీ.సీ.రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు చేయించి, రోడ్డు వేయించిన నేపథ్యంలో కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, సుమన్ గౌడ్, అనిల్ చౌదరి, సతీశ్ యాదవ్, సుధాకర్ యాదవ్, కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు మరియు కాలనీ కార్యవర్గ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యంపై గురి పెడితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు

### జీనియస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు రామకృష్ణ

**చౌటుప్పల్, జూలై 30 (వార్త వేదిక సూర్య):**
విద్యార్థులు తమ లక్ష్యంపై గురిపెడితే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని జీనియస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సౌజన్యంతో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి, మండల పరిధిలోని దేవలమ్మ నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఇంద్రజాల ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.

వ్యక్తిత్వ వికాస శిక్షణ మిలితం చేసి నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కులము, మతం, పేదరికం ప్రతిభకు అడ్డు కాదని, ఎంతో మంది క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. మనిషి మెదడు కోటి కంప్యూటర్లతో సమానమని, ఎంతో శక్తివంతమైన మెదడును సరైన విధంగా ఉపయోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని తెలిపారు. ఎవరికైనా రోజుకు 24 గంటల సమయమే ఉంటుం దని, దాన్ని సక్రమంగా, ప్రణాళిక ప్రకారం వినియోగించుకోవాలని సూచించారు. సెల్ ఫోను వినియోగం సమయాన్ని తినేస్తుందని, దానికి బానిసైతే జీవితం నరకంగా మారుతుందని హెచ్చరించారు. సిగరెట్టు, గుట్కా, మద్యం అలవాటు విలువైన జీవితాలను నాశనం చేస్తుందన్నారు. విద్యార్థి జీవితం ఎంతో విలువైందని, భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేదరికం నుంచి ప్రపంచం గౌరవించే




స్థాయికి ఎదిగారని, ఆయన చెప్పినట్టుగా విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకొని వాటిని సాధించేవరకు విశ్రమించకూడదని తెలిపారు. ప్రపంచంలో ఒక మనిషిని పోలిన మనిషి మరొకరు ఉండరని, నీకు నువ్వే ప్రత్యేకమని, ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు, జన్మభూమికి, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని రామకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాధికారి గురువారావు, ప్రధానోపాధ్యాయురాలు ధీరావత్ భార్గవి, లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చైర్మన్ తీరందాసు జగన్నాథ్, కార్యదర్శి ఎండి అతహార్ పాష, కోశాధికారి చిలువేరు మంగయ్య, లయన్స్ కటకం ప్రశాంత్, సంపూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ పట్ల అవగాహన పండ్లు, పౌష్టిక ఆహారం కిట్లు పంపిణీ

**చౌటుప్పల్, జూలై 30 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు బుధవారం వివిధ శాఖల అధికారులు చౌటుప్పల్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న 9





నెలలు నిండిన గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పండ్లు, పౌష్టిక ఆహారము కిట్లను గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న అనుభవజ్ఞులైన స్త్రీ వైద్య నిపుణుల వద్ద పరీక్షలు చేయించుకొని వారు వారు ఇచ్చిన సూచనలు, సలహాలను పాటించాలని, నార్మల్ డెలివరీ ల కోసం పౌష్టికాహారం తీసుకోవాలని, మందులను వాడాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలంతా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అనవసరంగా డబ్బులను వృధాగా ఖర్చు చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను చేసుకుని డబ్బులను పొదుపు చేసుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివిధ శాఖల అధికారులు గర్భిణీ స్త్రీలకు సూచించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో సందీప్ కుమార్, మండల పంచాయతీ అధికారి ఊట్కూరు అంజిరెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటమరాజు, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ నరేష్, సిడిపిఓ వెంకటరమణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సువర్ణ, సూర్యకళ, శోభారాణి, హెచ్ఇఓ సత్యనారాయణ, ఆరోగ్య కార్య కర్తలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మళ్లీ తాము చదువుకున్న స్కూల్‌కే నీటి రూపంలో ప్రేమను పంచిన విద్యార్థులు

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 30(వార్త వేదిక సూర్య):**
విద్యార్థి జీవితం మనిషి జీవితంలో అత్యంత కీలకమైన దశ. ఈ దశలో పొందిన అనుభవాలు, సంబంధాలు జీవితాంతం గుర్తుండి పోయేవే. అదే విషయాన్ని నిజం చేస్తూ, రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో 1983 బ్యాచ్ విద్యార్థులు గొప్ప ఉదాహరణగా నిలిచారు. తమ పూర్వ పాఠశాలలో తాగునీటి సమస్యను గమనించి, పాఠశాల విద్యార్థుల అవసరాన్ని గుర్తించి, స్వయంగా ఖర్చులు భరించి బోరు త్రవ్వించి నీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ అభినందనీయమైన కార్యక్రమం బుధవారం నాడు పాఠశాల ప్రాంగణంలో జరిగింది. విద్యార్థులకు మేలు చేయాలనే సత్సంకల్పంతో ముందుకు వచ్చిన ఈ కార్యక్రమానికి సమ సురేందర్ రెడ్డి, కృష్ణ రావు నాయకత్వం వహించారు. వారు తమ తరం మిత్రులతో కలిసి ఈ అవసరాన్ని గుర్తించి, తక్షణమే చర్యలు చేపట్టారు.అధ్యక్షుడు నిశ్కల్ రెడ్డి మాట్లాడుతూ, పాత విద్యార్థులు ఇలా ముందుకొచ్చి స్కూల్ అభివృద్ధికి సహకరించడం నిజంగా గర్వించదగిన విషయం. ఇది ఈ ప్రాంత విద్యాభివృద్ధికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది, అని పేర్కొన్నారు. వీరు అందరూ కలిసి 1983 బ్యాచ్ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. తమ స్థాయి నుంచీ పాఠశాల అభివృద్ధికి ఏమి చేయగలమో ఆ దిశగా



ప్రతిఒక్కరూ ఆలోచించాలని, ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులం దరికీ స్ఫూర్తిగా నిలవాలని కోరారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, మరియు విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తపరి చారు. పిల్లల చిరునవ్వుల్లో తాము చేసిన సేవకు గల అసలైన ప్రతిఫలం కనిపించిందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డా. కె. పవన్ చంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. సల్లా సౌజన్య,ఉపాధ్యక్షుడు డా. జె.



కమలాకర్ సంయుక్త కార్యదర్శి డా. పి. రమేష్, ఖజానాదారు డా. పి. ప్రసాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్‌లో స్కూల్ స్టూడెంట్స్ కౌన్సిల్ ఎన్నికలు

**కోరుట్ల, జూలై 30(వార్త వేదిక సూర్య):**
నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్, మెట్ పల్లి యందు బుధవారం రోజున భారత దేశ ప్రజాస్వామ్య సార్వత్రిక ఎన్నికలను తలపించే విధంగా, విద్యార్థులలో ప్రజాస్వామ్య పద్ధతి, ఓటు హక్కు విలువ, నాయకత్వ లక్షణాలు తదితర అంశాలపై అవగాహన చైతన్యాన్ని పెంపొందించేందుకు స్కూల్ స్టూడెంట్స్ కౌన్సిల్ ఎలక్షన్స్ జరిపారు. ఈ ఎన్నికల్లో విద్యార్థులే అభ్యర్థులుగా నిలబడి, అదే విధంగా విద్యార్థులే ఓటర్లుగా పాల్గొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ప్రక్రియను అనుసరించారు. నామినేషన్ల నుండి ప్రచారం వరకు, ఓటింగ్, ఓట్ల లెక్కింపు ఫలితాల ప్రకటన వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియను అనుభవిస్తూ విద్యార్థులు అనుభవాత్మకంగా



నేర్చుకున్నారు.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో ఎంతో నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించబడింది. విద్యార్థులలో నాయకత్వం, బాధ్యత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం వంటి గుణాల పరిపుష్టికి ఈ కార్యక్రమం దోహదపడింది.ఈ సందర్భంగా నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ ఫౌండర్ & ప్రిన్సిపాల్ వీబీ మహర్షి మాట్లాడుతూ,ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్తులో ఉత్తమ సమాజ పౌరులుగా తీర్చిదిద్దడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ వీబీ మహర్షి నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ ఫౌండర్ & ప్రిన్సిపాల్, హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి మద్దిరాల అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో కెనాల్ క్లీనింగ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని..

**తొర్రూర్, జూలై 30(వార్త వేదిక సూర్య):**
పాలకుర్తి నియోజక వర్గం,పెద్దవంగర మండలం,వడ్డేకొత్తపల్లి గ్రామంలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి స్వంత ఖర్చులతో కెనాల్ క్లినింగ్ పనులను ప్రారంభించారు.గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని



వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఈ రోజు ప్రత్యేకంగా వడ్డేకొత్తపల్లి గ్రామానికి చేరుకుని కెనాల్ క్లినింగ్ పనులకు కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డిపాల్గొని వడ్డేకొత్తపల్లి కెనాల్ నుంచి చిన్న చెరువు వరకు సాగు నీరు దిగలేని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, మురుగు, మట్టి, చెత్త తొలగించి కాలువను శుభ్రపరచే పనులను చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలే నా సమస్యలు,ప్రభుత్వ సహాయం ఆలస్యం అయినా, ప్రజాప్రతినిధిగా నా బాధ్యత నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని,కేవలం అధికారికంగా కాకుండా, వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని ఈ పనులు చేపట్టానని పేర్కొన్నారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే స్పందన, ప్రజల పట్ల గల బాధ్యతాయుత వైఖరి యశస్విని రెడ్డి నాయకత్వానికి అద్దంపడుతున్నాయని,కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు సేవ చేయడం మా నైతిక బాధ్యత, అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు,రైతులు,మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.




## షేక్ మహమ్మద్ తల్లిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, జూలై 30(వార్త వేదిక సూర్య):** మెట్టుపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ మొహమ్మద్ తల్లి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఉండగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు షేక్ మహ్మద్ ఇంట్లో ఆయన తల్లిని పరామర్శించారు.

జువ్వాడి కృష్ణారావు వెంట మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ‘కూలీ’ నుంచి పవర్‌హౌస్ సాంగ్



సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ ‘కూలీ’కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు.

ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు, సాంగ్స్ సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. ‘చికిటు’, మోనికా సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ కూలీ నుంచి పవర్‌హౌస్ సాంగ్ రిలీజ్ చేశారు. రాక్ స్టార్ ఆనిరుధ్ ఈ పాటని పవర్ ప్యాక్డ్ సెన్సేషనల్ నెంబర్ కంపోజ్ చేశారు. రాంబాబు గోసాల రాసిన లిరిక్స్ సూపర్ స్టార్ రజనీ ఇమేజ్ కి పర్ఫెక్ట్ గా ఫిట్ అయ్యాయి. అరివు & కోరస్ వోకల్స్ మెస్మరైజింగ్ వున్నాయి. పవర్‌హౌస్ సాంగ్‌లో రజనీ పవర్ ఫుల్ ప్రజెన్స్ నెక్స్ట్ లెవల్ లో వుంది. అందరినీ ఆకట్టుకున్న ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది.

# రిషబ్ శెట్టితో భారీ చిత్రాన్ని ప్రకటించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్

ప్రేక్షకులకు వైవిధ్యభరితమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలతో దూసుకుపోతోంది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ఇప్పుడు ఈ సంస్థ మరో భారీ చిత్రానికి శ్రీకారం చుట్టింది. ‘కాంతార’ చిత్రంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ అగ్ర కథానాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓ భారీ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం ‘కాంతార 2’ చిత్ర పనుల్లో నిమగ్నమై ఉన్న రిషబ్, ఒక ఫిక్షనల్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా కోసం సితారతో చేతులు కలిపారు. 18వ శతాబ్దంలో భారత్‌లోని అల్లకల్లోలంగా ఉన్న బెంగాల్ ప్రావిన్స్‌లో ఒక తిరుగుబాటుదారుడు ఎదిగిన క్రమం నేపథ్యంలో ఈ చిత్ర కథ ఉంటుంది.

మంచి కథకుడిగా పేరు గాంచిన, ప్రతిభావంతులైన అశ్విన్ గంగరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన ఓ అద్భుతమైన కథతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషలలో ఏక కాలంలో చిత్రీకరించబడుతుంది. తెలుగు, కన్నడతో పాటు తమిళం, హిందీ, మలయాళం భాషల్లో విడుదల కానుంది.

ప్రొడక్షన్ నెం.36 గా రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ నటీనటులు, ప్రతిభగల సాంకేతిక నిపుణులు ఈ చిత్రం కోసం పని చేయనున్నారు. కేవలం ప్రకటనతోనే భారతీయ సినిమాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారిన ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలను త్వరలో నిర్మాతలు వెల్లడించనున్నారు.




# బాక్సాఫీస్ స్పెషల్ వార్

ఈ ఏడాది ఆగస్ట్ 14 టాలీవుడ్ బాలీవుడ్ బాక్సాఫీస్‌కు పండగే. ఒకవైపు హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కలిసి నటించిన భారీ యాక్షన్ సినిమా ‘వార్ 2’ మరోవైపు రజనీకాంత్, నాగార్జున, అమిర్ ఖాన్, శృతి హాసన్ వంటి స్టార్ క్యాస్ట్‌తో సరికొత్త యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘కూలి’. ఈ రెండు సినిమాల మధ్య పోటీపై ఇప్పటికే ఇండస్ట్రీలో హైప్ క్రియేట్ అయింది. కంటెంట్, స్కేల్, మార్కెట్ అన్ని విషయంలోనూ రెండు సినిమాలూ పక్కా బిగ్ స్క్రీన్ ఫైట్ కి సిద్ధంగా ఉన్నాయి. కానీ, ప్రేక్షకుల్లో ఇప్పుడు మ్యూజిక్ పై చర్చ మొదలైంది. అనిరుధ్ మ్యూజిక్ మ్యాజిక్ కూలికి సంగీతం అందిస్తున్న అనిరుధ్ తనదైన స్టైల్‌తో ఇప్పటికే పాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యేలా చేశాడు. మౌనికా మౌనికా, పవర్ హౌస్ వంటి పాటలు యూత్‌ని పిచ్చెక్కించాయి. ట్రెండ్ మేకర్‌గా పేరు సంపాదించుకున్న అనిరుధ్, మాస్ తో క్లాస్ కాంబినేషన్‌ని మళ్ళీ నిరూపించాడు. పాటలు మాత్రమే కాదు, బీజీఎమ్ లోనూ ఇంటెన్సిటీ పెంచుతూ ప్రేక్షకులను థియేటర్‌లో ఎమోషన్‌కు గురి చేసే స్కోర్ ఇచ్చాడు. అందుకే కూలికి మొదటి పాట నుంచి హైప్ పెరిగిపోతుంది. వార్ 2లో ప్రీతమ్ ఇదే సమయంలో, వార్ 2లో మ్యూజిక్ డైరెక్టర్‌గా ప్రీతమ్ రీ ఎంట్రీ ఇస్తున్నాడు. ‘ధూమ్’తో నార్త్ ఇండియా మొత్తం ఊపేసిన ప్రీతమ్, ఈ సినిమా ఫస్ట్ సింగిల్ ‘అవాన్ జవాన్’తో మళ్లీ ట్రెండ్ సెట్ చేయాలని చూస్తున్నాడు. నిజానికి, గత కొంతకాలంగా ప్రీతమ్ ఆల్బమ్‌లు అంతగా దుమ్ము లేపలేదు. కొన్ని పాటలు మాత్రమే పాపులర్ అయ్యాయి కానీ, ఓ చార్ట్ బస్టర్ ఆల్బమ్ ఇవ్వడం కొన్నేళ్లుగా జరగలేదు. ఇప్పుడు యశ్ రాజ్ ఫిలిమ్స్ వరల్డ్ క్లీన్ మార్కెట్ కోసం, తెలుగు, హిందీ రెండు సైడ్స్‌ని టార్గెట్ చేస్తూ పాటలు కంపోజ్ చేసినట్టు సమాచారం. ఫ్యాన్స్ అంచనాలు, మ్యూజిక్ ట్రెండ్ డిస్కషన్ ఇప్పుడు ఫ్యాన్స్, మ్యూజిక్ లవర్స్ అందరి మ్యూజికల్ క్లాష్‌పైనే ఉంది. అనిరుధ్



మ్యాజిక్, యువతలో ఎప్పుడూ ఫస్ట్ ప్లేస్‌లోనే ఉంటుంది. కానీ, ప్రీతమ్ దగ్గర ‘ధూమ్’ బీజీఎమ్, హై రేంజ్ ట్రాక్‌ల అనుభవం ఉంది. ఈసారి మళ్ళీ అలాంటి మ్యూజిక్ ఇవ్వగలడా? స్పీడ్, స్టైల్ విషయంలో ప్రీతమ్ తన మార్క్ చూపించాలి.

ఇక జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రత్యేకంగా తెలుగు వెర్షన్‌పై దృష్టిపెట్టారు. వార్ 2 ఆల్బమ్ పూర్తి స్థాయిలో క్లిక్ అయితే, ప్రీతమ్‌కు టాలీవుడ్‌లో మళ్ళీ మంచి క్రేజ్ వస్తుంది. ఈసారి పాటల పోటీ వేరు. ఒకరికి యూత్ రెస్పాన్స్, మరొకరికి మాస్–క్లాస్ కలయిక. అనిరుధ్ వర్క్ అంతర్జాతీయ ప్రమాణాలు తాకితే, ప్రీతమ్ ‘వార్’ లెవెల్లో స్పై థ్రిల్, మాస్ మ్యూజిక్ మిక్స్ ఇవ్వాలని ట్రై చేస్తున్నాడు.

# ప్రపంచంలో జరిగే బర్నింగ్‌పాయింట్స్ “థాంక్యూ డియర్”

మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో కృష్ణ వంశీ వద్ద అసోసియేట్ డైరెక్టర్ గా చేసిన తోట శ్రీకాంత్ కుమార్ రచన & దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మాత గా ఆగస్టు 1వ తేదీన విడుదల అవుతున్న చిత్రం “థాంక్యూ డియర్”. ఈ చిత్రంలో హీరోయిన్ గా హెబ్బా పటేల్, త్రంత మూవీ ఫేమ్ ధనుష్ రఘుముద్రి హీరోగా, రేఖ నిరోషా మరో హీరోయిన్ గా



నటిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కమర్షియల్ ఎలిమెంట్స్, కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే తో వరల్డ్ బర్నింగ్ ఇష్యూ గురించి వివరించిన ఈ చిత్రం విడుదల కాకముందే హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ లో ప్రత్యేక ప్రదర్శన జరగడమే కాక 15th గోవా ఇంటర్ నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో బెస్ట్ డైరెక్టర్ అవార్డ్ తో పాటు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కరెంట్ అఫ్ఫైర్స్ చే రిజిస్టర్ కాబడిన బెంగళూరు ఇండియా ఆర్ట్ అండ్ లిటలేచర్ అసోసియేషన్, వెస్ట్ బెంగాల్ వెల్రెడ్ అసోసియేషన్ నుంచి హెబ్బా పటేల్ ఉత్తమ నటిగా, డెబ్యూ ప్రొడ్యూసర్ గా పప్పు బాలాజీ రెడ్డి, సహాయ నటీనటులుగా నాగ మహేష్ , రేఖ నిరోషా అవార్డ్స్ పొందారు. ఇటీవల విడుదలైన పాటకు, ట్రైలర్ కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో రవి ప్రకాశ్, నాగ మహేష్, వీర శంకర్, ఛత్రపతి శేఖర్, మీనాకుమారి, బేబీ ప్రభావతి, బలగం సుజాత, సంక్రాంతి శ్రీనివాస్ నాయుడు, వీనిషా, వర్ధిని, పప్పు చందు తదితరులు నటించగా పిఎల్కే రెడ్డి డీఓపీగా పని చేశారు. సుభాష్ ఆనంద్ సంగీతం అందించారు. విడుదల తేదీ దగ్గర పడిన సందర్భంగా ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ తోట మాట్లాడుతూ... ఈ సినిమాను ప్రపంచంలో జరిగే ఒక బర్నింగ్ పాయింట్ను తీసుకొని కమర్షియల్ ఎలిమెంట్స్ తో కలిపి ఫ్యామిలీ అంతా చూసే విధంగా చేసాము. నాకు సపోర్ట్ చేసిన నిర్మాత బాలాజీ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే చిత్రంలో నటించిన నటీనటులు అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. సినిమాలో కథ ఎంత ముఖ్యమో స్క్రీన్ ప్లే కూడా అంతే ముఖ్యం. ఈ సినిమా అంతా కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే లో ఉండబోతుంది. ఒక మంచి సందేశం తో అందరూ కనెక్ట్ అయ్యే విధంగా ఈ సినిమాను ఉండబోతుంది. అలాగే చిత్రానికి ఇప్పటికే ఎన్నో అవార్డులు రావడం విశేషం. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను” అన్నారు.

నిర్మాత బాలాజీ మాట్లాడుతూ... ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న మా చిత్రాన్ని ప్రేక్షకులు అందరిని ఆకట్టుకుంటుంది అని అనుకుంటున్నాను. చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక బృందం అంతా సినిమాకు బాగా సపోర్ట్ చేశారు” అన్నారు.



# ‘కింగ్‌డమ్’లో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి- విజయ్ దేవరకొండ

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురు చూస్తున్న చిత్రం ‘కింగ్‌డమ్’. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్ ముఖ్య పాత్రలు పోషించారు.

గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న ‘కింగ్‌డమ్’పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్ళింది. గురువారం ‘కింగ్‌డమ్’ ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం పాత్రికేయుల సమావేశం నిర్వహించింది.

ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. “సినిమా అవుట్ పుట్ పట్ల మేము చాలా సంతృప్తిగా ఉన్నాము. బుకింగ్స్ కి వస్తున్న అద్భుతమైన స్పందన చూసి మాకు సంతోషంగా ఉంది. తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న భరోసాతోనే.. మేము సినిమా విడుదల ముందు ఇంత ప్రశాంతంగా ఉండగలుగుతున్నాము. ‘జెర్సీ’ సినిమా తీసిన గౌతమ్ తిన్ననూరి ‘కింగ్‌డమ్’ ఇది. ఈ చిత్రంలో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా.. కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమ కోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ప్రేక్షకులు ‘కింగ్‌డమ్’ ప్రపంచంలోకి వెళ్తారు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి అనుభూతిని ఇస్తుంది” అన్నారు.

# సీట్ ఎడ్జ్ సస్పెన్స్ థ్రిల్లర్ “నెట్‌వర్క్” స్ట్రీమింగ్



తెలుగు ప్రేక్షకులకు క్యాలిటీ కంటెంట్ అందించడంలో ముందున్న ఆహా ఓటీటీలో ఇప్పుడు మరో ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్ “నెట్‌వర్క్”తో ముందుకొస్తోంది. శ్రీకాంత్ శ్రీరామ్, కామ్నా జెఠ్మలానీ, ప్రియా వడ్లమాని, శ్రీనివాస్ సాయి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ స్క్రీన్‌ప్లే, అత్యద్భుత విజువల్స్‌తో మొదటి సన్నివేశం నుంచి చివరిదాకా కట్టిపడేసే ఈ సిరీస్‌కు సతీష్ చంద్ర నాదెళ్ళ దర్శకత్వం వహించారు. రమ్య సినిమా బ్యానర్‌పై లావణ్య యన్ఎస్, ఎంజి జంగం నిర్మించారు.

ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సిరీస్‌పై భారీ అంచనాలను పెంచింది. ఆన్‌లైన్ డిపెండెంట్, ఆన్లైన్ గ్యాంబ్లర్, ఆన్లైన్ డేటింగ్, ఆన్లైన్ ఇన్ఫ్లూయన్సర్.. ఇలా నాలుగు పాత్రలు నెట్‌వర్క్ బ్యాక్‌డ్రాప్‌తో ముందుకు సాగడం, ఆ తర్వాత కథలో వచ్చే మలుపులు చాలా ఎక్సైట్‌మెంట్ క్రియేట్ చేశాయి.

“మనం డైరెక్షన్స్ ఇస్తే పని చేయాల్సిన వస్తువు. మన లైఫ్‌ని డైరెక్ట్ చేయకూడదు” అనే డైలాగ్ నెట్‌వర్క్ కథ డెప్త్‌ను ప్రజెంట్ చేస్తోంది. తాగుబోతు రమేష్, సమ్మెట గాంధీ, జోష్ రవి, మీనా కుమారి, ఛత్రపతి శేఖర్, శివ (హిట్ 2), పద్మంజలి, కల్పలత (పుష్ప తల్లి), జెమినీ సురేష్, సిద్ధార్థ మీనన్, మహేష్ విట్టా, శివాని, మహి, మౌనిక రెడ్డి, జబర్దస్త్ ఫణి, చిత్రం శ్రీను, సుమన్ సెట్టి, ఫన్ బకెట్ భార్గవి, ఫన్ బకెట్ ఫణి లాంటి ప్రముఖ నటులు ఈ సిరీస్‌లో కీలక పాత్రల్లో కనిపించడం విశేషం.



# మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘సార్ మేడమ్’ - హీరో విజయ్ సేతుపతి

వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటించిన రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా ‘సార్ మేడమ్’. A Rugged Love Story అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఇటీవలే తమిళ్ లో విడుదలైన ఈ చిత్రం బిగ్గెస్ట్ హిట్ ని అందుకుంది. ఆగస్ట్ 1న తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహిచారు. హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ... ఈ సినిమా తమిళ్ లో చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. నేనెప్పుడూ హైదరాబాద్ వచ్చిన తెలుగు ప్రజలు ఎంతగానో ప్రేమ అభిమానాన్ని చూపిస్తారు. ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమాకి తెలుగు పాటలు రాంబాబు చాలా చక్కగా రాశారు. వినసొంపుగా వున్నాయి. అందరూ రిలేట్ చేసుకునే కథ ఇది. ఈ సినిమా కోసం పరాటా చేయడం నేర్చుకున్నాను. రెండు నెలల కోర్స్ కూడా చేశాను (నవ్వుతూ) డైరెక్టర్ సినిమాని చాలా అద్భుతంగా తీశారు. నేను ఏ క్యారెక్టర్ చేసిన ప్రతి సినిమాని ఎంజాయ్ చేస్తూనే చేశాను. ఈ సినిమా కూడా చాలా అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్. డైరెక్టర్ ఈ కథని చాలా అద్భుతంగా రాశారు.

చాలా ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేశాము. నిత్యతో వర్క్ చేయడం ఎప్పుడూ హ్యాపీగా ఉంటుంది. మేము సినిమా గురించి, కథ గురించి. పాత్రల గురించి చాలా విషయాలు చర్చించుకుంటాము. ఈ సినిమా అంతా ఒక ఫ్యామిలీ ఎట్మాస్ఫియర్ లో జరిగింది. అందరూ థియేటర్స్‌లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు’అన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**